నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
6 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



దద్దాల నారాయణ యాదవ్‌కు సహకరించని ఆపార్టీ వర్గాలు

దూసుకుపోతున్న కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ధీమా సడలి బెంబేలెత్తుతోన్న దద్దాల

దద్దాల అభ్యర్థిత్వంపై కలసిరాని పార్టీ శ్రేణులు

ప్రత్యర్థి ప్రధాన సామాజికవర్గానికి చెందడంతో ప్రశ్నార్థకంగా గెలుపు

నామినేషన్ల పర్వం నుంచి దద్దాలపై వివిధ కేసుల దుమారం

రోజురోజుకు టిడిపిలోకి పెరుగుతోన్న వలసలు

వలసలు నివారించడంలో విఫలమవుతోన్న నేతలు

## కనిగిరి వైసిపికి
# గెలుపు కష్టాలు

**కనిగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు గట్టి దెబ్బ తగులుతోంది. నిన్నటిదాకా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గెలుపు ఖాయం అంటూ సాక్షాత్తూ ఆ పార్టీ వారే చెప్పినవారు నేడు కష్టమంటూ వెల్లబుచ్చుతున్నారంటే నియోజకవర్గంలో ఫ్యానుకు బేరింగ్‌లు పోయి మరమ్మతులకు గురైందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

గత నెల రోజులుగా నియోజకవర్గంలో వైసీపీని వీడి టిడిపిలోకి వలసలు భారీగా పెరిగాయి. వలసలు నివారించడంలో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ విఫలమయ్యారు. టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలో రోజురోజుకు వైసీపీ నుంచి టిడిపిలోకి ఉగ్ర సమక్షంలో భారీగా చేరికలతో దూసుకుపోతున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధీమా సడలిపోతున్నాడు. నామినేషన్ దాఖలు సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పలు కేసులు ఉన్నట్లు పొందుపరచడంతో నియోజకవర్గంలో దుమారం రేపుతుంది. 13న జరుగే సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి కొండపైన టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమంటూ సాక్షాత్తూ వైసీపీ నేతలు వెల్లడిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ ఒకే వర్గానికి కొమ్ము కాశారని, ప్రస్తుతం వైసీపీ అధిష్టానం బీసి సామాజిక వర్గానికి సంబంధించి దద్దాల నారాయణ యాదవ్‌కు టికెట్ కట్టబెట్టడంతో రెడ్డి సామాజిక వర్గం అనుకూలంగా లేరని, మేమంతా ఉగ్రకే మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో 42 వేల మెజార్టీతో గెలిచిన బుర్రా మధుసూదన్ యాదవ్ నియోజకవర్గంలో సొంత సామాజిక వర్గానికి చెందిన వారికే పదవులు అప్పజెప్పడంతో స్థానిక నాయకులు గుర్రుగా ఉన్నారు. రాజకీయ అనుభవం లేని దద్దాల నారాయణ యాదవ్‌ను అధిష్టానం నియమించడంతో నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం పూర్తిగా దూరంగా ఉన్నామని ఎన్నికల్లో ఉగ్ర నరసింహారెడ్డికి మేమంతా ఓట్లు వేస్తామని ముఖ్యనేత ఒకరు

మిగతా 3లో





## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

**కూటమికి పట్టం కట్టండి**

**చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం**

**ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. కూటమి గెలుపునకు అందరూ సహకరించాలని కోరారు. ఆదివారం ఎంఎస్ ఫంక్షన్ హాలులో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్, కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, జనసేన జిల్లా ఇంచార్జి షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా కూటమికి అండగా నిలవాలన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి, పేదలకు సంక్షేమం సాధ్యమని తెలిపారు. మొదటి నుండి ఆర్యవైశ్యులకు అండగా టిడిపి ఉందని పేర్కొన్నారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. కూటమి అధికారమే లక్ష్యంగా ప్రతి

మిగతా 3లో



## జగన్‌ను ఇంటికి పంపేందుకు
# జనం సిద్ధం

**రైతులను తీవ్రంగా నష్టపరిచిన వైసిపి ప్రభుత్వం**

**రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ పాలకులు**

**అధికారాన్ని అడ్డం పెట్టుకుని వ్యవస్థలన్నీ నాశనం**

**యానాది కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం**

**ఇంకొల్లు ప్రచారంలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి**

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: వైసిపి పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రజాకూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఆదివారం మార్టూరు జనార్ధన్‌కాలనీ, ఇంకొల్లు మండలం నక్కలపాలెం నాగండ్ల సూదివారిపాలెం ఇడుపులపాడు పూసపాడులో ఎన్నికల శంఖారావంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలను ఆర్థికంగా

మిగతా 3లో

## అధికారంలోకి రాగానే టిడ్కో గృహాలు అందిస్తాం: గొట్టిపాటి రవికుమార్



12 లో...



2 లో...

**నరేంద్రవర్మకు బాపట్లలో బ్రహ్మరథం**



7 లో...

**రైతులపై ప్రభుత్వానికి కనికరం లేదు**

## వర్మ గెలుపు కోసం ఇంటింటికి కారుమూరి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెదేపా,జనసేన, బీజేపీ ఎన్డీఏ కూటమి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బై బై వైసీపీ- వెల్కమ్ టీడీపీ అని నినాదం తో బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ 87 బూతు 16 వ వార్డు శృంగార పురం, భీమవారిపాలెం లో ప్రచార కార్యక్రమం భూత్ ఇంచార్జి కొటికలపూడి నాగయ్య ఆధ్వర్యంలో కారుమూరి ఆంజనేష్ నిర్వహించారు. ఇంటి ఇంటీకీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల పై విస్తృత ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి నరేంద్ర వర్మ ని ఎమ్మెల్యే గా, తేనేటి.కృష్ణ ప్రసాద్ ని ఎంపీ గా సైకిల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శివ, నలూరి లక్ష్మీపతి, సంబ శివ, పాతకోట వెంకటేశ్వర్లు, పంచకర్ల నాగాంజనేయులు, కందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్తకులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోండి మీకు అండగా ఉంటా

**- వేగేశన నరేంద్ర వర్మ**





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు శ్రీ నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ ను సందర్శించి మార్కెట్ లో వివిధ రకాల చిరు వ్యాపారులతో మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు, మార్కెట్ లో పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరచి వ్యాపారులకు అండగా నిలుస్తానని చిరువ్యాపారుల కళ్లల్లో ఆనందం, వారి ముఖాల్లో చిరునవ్వును చూడటమే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సైకిల్ గుర్తుకి ఓటేసి గెలిపించాలని కోరారు, అదే విధంగా ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాలని, ప్రజా ప్రభుత్వం తోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కెనరా బ్యాంక్ పక్కన సూర్య కాళీ ఫంక్షన్ హాల్ లో జరిగిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ట్రెజరర్ షేక్ అల్లావుద్దీన్ కుమార్తె, నిజాంపట్నం మండలం బావూజి పాలెం సర్పంచ్ గా ఉన్న మాజీ సైనికుడు నజీర్ కుమారుడుల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ మాజీ సైనికుల కుటుంబా లలో జరుగుతున్న శుభ కార్యాలలో పాల్గొనటం సంతోషదాయకం అని తెలియ జేసీ, ప్రతి మాజీ సైనికుడు క్రమశిక్షణ కలిగిన జీవనం సాగిస్తూ తమ కుటుంబాలను అభివృద్ధి పదంలో నడిపించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో నిజాంపట్నం అసోసి యేషన్ ప్రెసిడెంట్ షేక్ సుల్తాన్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసి యేషన్ సెక్రటరీ సయ్యద్ అఖిల్ , ట్రెజరర్ పూవాడ య ల్లమంద, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, షేక్ కరిముల్ల, అబ్దుల్ రజాక్, డి వెంకటేశ్వర్లు, పసుపు లేటి ప్రసాద్, పి రాధాకృష్ణ మూర్తి, నాగరాజు, పోతు రాజు రెడ్డి, ఈవూరి చంద్ర మోహన్, షేక్ బాజీ, పీట సారథి, పర్వతరెడ్డి రామాంజనేయులు, రాయి పూడి శ్రీనివా సరా వు, నిజాంపట్నం శుభానీ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# నరేంద్ర వర్మ కి బ్రహ్మరథం పడుతున్న బాపట్ల ప్రజలు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్ట ణంలోని 4, 5, 6 వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళహారు తులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతి చోటా ఆయనకు ఘణస్వాగతం పలికారు. వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పధఃకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యా చరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, ము రు గు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమ స్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. బాపట్ల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాల కతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిం చాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొం దించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలు గులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజల కు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యే గాను, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపిం చాలని కోరారు. బాపట్ల జనసేన నియోజకవర్గ సమ న్వయ కర్త నామన శివన్నారాయణ, టీడీపి, జనసేన, బీజేపీ కార్య కర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లెలమూడి లో అమ్మ నాన్న కళ్యాణ మహోత్సవము



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో వేంచేసియున్న అమ్మ కళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా అమ్మానాన్న విగ్రహాల ఊరేగింపు తో ప్రారంభమై వాతలయ(వి ఏ ఎస్ కె హెచ్ ) ప్రాంగణంలో, భక్తజన సందోహం మధ్య వేద మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవముగా అమ్మనాన్న కళ్యాణోత్సవం జరిగినది. మహా సంకల్పం, జీలకర్ర బెల్లం, మాంగల్య సూత్రధారణ వేదోక్తంగా అర్చక స్వాములు జరిపించారు. ఈ సందర్భంగా జిల్లెలమూడిలో సామూహిక ఉపనయన కార్యక్రమాలు వివిధ ప్రాంతంలో నుండి, అనేక రాష్ట్రాల నుండి విచ్చేసి అమ్మ సన్నిధిలో ఉపనయనములు జరిపించుకోవడం విశేషం . వెయ్యి మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నూతనంగా శ్రీ విశ్వ జనని పరిషత్ చైర్మన్గగా వి.ఎస్. ఆర్. మూర్తి శ్రీ అనసూయేశ్వరాలయంలో వేద ఆశీర్వచనములు మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో శ్రీ విశ్వజనీ పరిషత్ ట్రస్ట్ ప్యాట్రిన్ బ్రహ్మాండం రవీందర్రావు, సభ్యులు దినకర్, గిరిధర్ కుమార్, రామబ్రహ్మం, ధర్మసూరి, రాఘవేంద్రరావు పాల్గొని అమ్మ నాన్న గార్ల కళ్యాణ మహోత్సవము తిలకించారు.

# ఆహార నియమాలు పాటించాలి: పేరలి బాలకృష్ణమూర్తి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైద్యుల సూ చనల మేరకు ఆహార నియమాలు పాటి స్తూ మందులు వాడాలని పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత ,నిజా మాబాద్ ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు పేరలి బాలకృష్ణమూర్తి అన్నారు. కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో 250 వ ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం ఆదివారం జరిగింది. ఈ శిబిర ంలో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మో హన్ రావు పాల్గొని సుమారు 110 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. శిబిరంకు వచ్చిన వారం దరికీ అన్న ప్రసాదం అందించడం జరిగి ంది. వైద్యు లు చల్లా రామ్మోహన్ రావు ,పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత ,నిజామాబాద్ ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పేరలి బాల కృష్ణమూర్తి బీపీ షుగర్ ఉన్న రోగులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం డాక్టర్ బాలకృష్ణమూర్తిని సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బరావు ,ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,వ్యవస్థాపకులు కాటూరి వెంకటే శ్వరావు ,ట్రెజరర్ పెనుమెత్స బాపిరాజు తదితరులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజ ేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, జిడుగు వెంకటేశ్వర్లు,బుర్ల బుల్లియ్య ,కె.రమనరాజు, ఆలపాటి సాంబశివరావు, జిడుగు బాలకొటేశ్వరరావు, కాటూరి బాజి తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత మానవుడు మార్క్స్: మేకల ప్రసాద్




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదాన్ని శ్రామిక వర్గానికి అందించిన ప్రపంచ శ్రామిక వర్గ పక్షపాతి కారల్ మార్క్స్ 206 వ జయంతి ని సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమొక్రసీ బాపట్ల పట్టణ కమిటీ ఆద్వర్యం లో డ్రైవర్స్ కాలనీ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు మేకల ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మార్క్స్ మహోన్నతమైన మానవుడని, రాజకీయాల లోనూ, విజ్ఞాన శాస్త్రాల లోనూ, కళల లోనూ నిమగ్నులు అవగల స్తితిలో ఉండేందుకు, ముందు మనుషులకి తిండి, నీళ్ళు, దుస్తులు ఉండాలని కారల్ మార్క్స్ భావించారని అన్నారు. మానవులకి అవసరం అయిన పాదార్థిక సరుకులని ఉత్పత్తి చేయాలని మార్క్స్ భావించారని అన్నారు. సమాజపు ఆర్థిక అభివృద్ది స్తాయి పాదార్థిక ఉత్పాదక పునాది. దాని రాజకీయ నిర్మాణ రూపాన్ని వివిధ సై ద్ధాంతిక అభిప్రాయాలు, వగైరాలను నిర్ణయిస్తుంది అని అన్నారు.మానవులు భౌతిక ప్రపంచాన్ని మార్చడం తో పాటు తమని తాము మార్చుకుంటారని తాము ఏ పరిస్తితుల్లో జీవిస్తున్నారో ఆ పరిస్తితులు కూడా మారుస్తారని అన్నారు. దీని అర్థం చరిత్ర నిర్మాతలు ప్రధానంగా ఆయా మొత్తం శ్రామిక ప్రజలు నాగరికతకి, సంస్కృతికి ప్రాతిపదిక అయిన పాదార్థిక విలువలను సృష్టించేది విస్తృత శ్రామిక జన బాహుళ్యమే తప్ప మరొకటి కాదన్నారు. ఈ కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జె.కల్పన, పట్టణ నాయకులు జి.మరియమ్మ, ఏఐకేఎంఎస్ నాయకులు పామంజి. పోలమ్మ, ఎం.పీ. రంజాన్, ఐ ఎఫ్ టి యు బాపట్ల పట్టణ అధ్యక్షులు ఎం. రాఘవులు, పి వై ఎల్ నాయకులు వి.విజయ్, వంటపని ఇంటిపని వార్ల సంఘం బాపట్ల అధ్యక్షులు ఎన్. బీబీ జాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు షేక్. మౌలాలి, టి.ఏసుబాబు తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు.

## పుల్ల మెరకలు గ్రామంలో 10 కుటుంబాలు టీడీపీలో చేరిక

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లమెరక గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన 10 కుటుంబాలు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దున్నా సంగీతరావు ఆధ్వ ర్యంలో ఆదివారం రేపల్లె టిడిపి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరికి అనగాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు విసుకు చెందారన్నారు. రోజురో జుకు భారీగా వలసలు వస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే విజన్ కలిగిన నేత చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్య మంత్రి అవసరమని ప్రజలు కోరుకుం టున్నారన్నారు. ఈనెల 13వ తేదీన జరు గు సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు పార్టీలో చేరిన వారు పులివర్తి భాస్కరరావు, పులి వర్తి దేవసహాయం, బేతపూడి దావీదు, పులివర్తి బుల్లబ్బాయి, పులివర్తి ప్రభాకర్, కొక్కిలిగడ్డ మరియదాసు, దున్నానీలాంబ రం, పులివర్తి రాంబాబు, కొక్కిలి గడ్డ రవీంద్ర, కైతాపల్లి చక్రవర్తి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాత ఏడుకొండలు, దున్నాప్రదీప్ తేజ, దున్నారంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు చర్చిలో ప్రార్థనలు



బాపట్ల టౌన్ , మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల పార్లమెంట్ నియో జకవర్గ టీడీపి కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల పట్టణం లోని సీబీజెడ్ చర్చిలో ఆదివారం నిర్వహి ంచిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు.

# జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ఏపి ఎస్సి పిసిఆర్ సభ్యులు బత్తుల పద్మావతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలతోపాటు ఒంగోలు జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5-18 సంవత్సరాలు లోపు వయస్సు గల బాలల నుండి కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు బత్తుల పద్మావతి తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత దేశానికి చెందిన ఆసక్తిగల బాలలు జూలై 31 వ తేదీలోపు ఈ వెబ్సైట్, https:/awards.gov.in ద్వారా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్ర కమిటీ ద్వారా పరిశీలించి ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో 2025 జనవరిలో దేశ రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేయనున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో ప్రతిభ గల ఆయా రంగాల బాలలను విశేష సంఖ్యలో వెన్ను తట్టి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వివిధ శాఖల ద్వారా వీటిపై అవగాహనా కార్యక్రమాలు,సమావేశాలు,సదస్సులు ఏర్పాటు చేసి ఉధృత ప్రచారం తో రాష్ట్ర బాలల ప్రతిభా,పాటవాలు దేశంలో ఇనుమడింప చేసేలా చర్యలు చేపట్టేలా తాము ఆదేశాలిస్తున్నట్టు బత్తులపద్మావతి వెల్లడించారు.

## కనిగిరి వైసిపికి గెలుపు కష్టాలు

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేసి అందరితో శభాష్ అనిపించుకున్నారు. ఈ తరంలో రానున్న ఎన్నికల్లో విద్యావంతుడు అయిన ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అసెంబ్లీకి పంపించేందుకు నియోజకవర్గంలోని ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్టు తేటతెల్లమవుతోంది.

## సైకిల్ గుర్తుకు ఓటేసి అనగానిని గెలిపించండి

### ఎన్నికల ప్రచారంలో డాక్టర్ అనగాని కమల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ను ఆశీర్వదించి సైకిల్ గుర్తుకు ఓటేసి అనగానిని గెలిపించాలని సోదరి డాక్టర్ అనగాని కమల అన్నారు. మండలంలోని ఆరుంబాక పంచాయితీ యేమినేని వారి పాలెం, కామినేని వారి పాలెం గ్రామాలలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకి ఓటు వేసి అనగానిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దండమూడి ధరణి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె సాంబశివరావు, దాసరి రమణ మాస్టారు, ఈ ఊరి కృష్ణారావు, యేమినేని కోటయ్య స్వామి, యేమినేని భాస్కరరావు, నాగుల నరేంద్ర, బలగాని సుబ్బారావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, తాతా బాలాజీ, హరి ప్రసాద్, పడమట రవి, కృష్ణమోహన్, తాత వెంకట్రావు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### గోపాలపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో హర్షవర్ధన్



అద్దంకి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్ర బాబు నాయుడుతోనే సాధ్య పడుతుందని గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆయన తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమం నారా చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. ఒక్కచాన్స్ జగన్ కు మరొక సారి చోటు ఇవ్వవద్దని అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని హర్షవర్ధన్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలోకి 46 టిడిపి కుటుంబాలు చేరిక

### టిడిపిలో నమ్మకం లేక వైఎస్ఆర్ సీపీలోకి చేరిక

### గొబ్బూరు గ్రామం నుండి భారీ వలసలు



పెద్దారవీడు మేజర్‌న్యూస్: మండలంలోని గొబ్బూరు ఎస్సీ పాలెం 30 కుటుంబాలు 16 బీసీ కుటుంబాలు గొబ్బురు గ్రామానికి చెందిన 46 కుటుంబాలు వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ బత్తుల కాశయ్య, తాళ్ల బాల రాజు వీరి ఆధ్వర్యంలో టిడిపిని వీడి వైఎస్ ఆర్సిపి లోకి 46కుటుంబాలు యర్రగొండపాలెం పట్టణంలోని వైఎస్ ఆర్సిపి కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో వైసీపీలోకి ఆదివారం పార్టీలో చేరారు. వారికి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో తగిన గౌరవం కల్పిస్తామని తాటిపర్తి చంద్రశేఖర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డి, శ్యామ్, డి, ఇసాక్, ఎం మరి బాబు, ఎం చంద్రయ్య, జి ఆవులయ్య ఏసేబు, డిదానమయ్య, ఎస్ నాగరాజు, కె పాపయ్య, డి నాగయ్య, డి డేవిడ్, జి ఆమోస్, డి వేదాంతం, ఎం రాఘవ, డియోబు, డి రాజేష్ డి లూకయ్య, ఎం నాగేష్, ఎం దావీదు, ఎం పిచ్చయ్య, ఎం జోసఫ్ బుజ్జి, డి ఇజ్రాయిల్, సిహెచ్ చిన్ని, డి యోహాన్, డి ఇమ్మానియేల్ ఎం శ్రీను, డి పవన్ కుమార్, డి రవి ప్రసాద్, కొనంగి శివరాజు, తాళ్ల శీను, తాళ్ల సాయి, నల్లపాటి ఆదినారాయ, డి ఇసాక్, డి చిన్న ఇస్సాక్, జి శ్రీను డి సిద్దు, బి చిన్న ఎల్లయ్య బి ఎల్లయ్య, డి హసన్ది రాజా వలి, డి రసూల్ కె గురవయ్య, బి గురవయ్య, వి రామారావు, పి రామయ్య ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ఎదురెదురు ఆర్టీసీ బస్సులు ఢీ

### ఒకరు మృతి పలువురికి గాయాలు



పెద్దదోర్నాల మేజర్‌న్యూస్: శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ఎదురెదురు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో ఒకరు మృతి నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చింతల తుమ్మలబైల్ మధ్య ఘాట్‌లో ఆదివారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు నరసరావుపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం వెళ్తుండగా, అదే సమయంలో మంగళగిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురెదురు ఢీకొనడంతో ఒకరు మృతి, నలుగురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు వి రాజారావు68 సంవత్సరాలు గుంటూరు కి చెందిన ఇతను. మృతి చెందాడు. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న జై మమత, వి నాగేశ్వరరావు, కే.తులసి, కే.అన్నపూర్ణ, రాజు, లకు గాయాలయ్యాయి. అలాగే మంగళగిరి డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ గాయాలు అయ్యాయి. సమాచారం అందిన వెంటనే దోర్నాల ఎస్సై అంకమ్మరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.



రెండు బస్సులు ఢీకొనడంతో దాదాపు శ్రీశైలం ఘాట్లో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఎస్ఐ అంకమ్మరావు సంఘటన స్థలానికి వెళ్లి ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వడదెబ్బకు సర్పంచ్ మృతి



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మురారి సుబ్బమ్మ వడదెబ్బతో ఆదివారం మృతి చెందారు. ఎండ తీవ్రతను తట్టుకోలేక సొమ్మసిల్లి పోయిన సర్పంచ్ సుబ్బమ్మను ఒంగోలులోని వైద్యశాలకు తరలించగా అక్కడ మృతి చెందారు. దీంతో గ్రామస్తులు, మృతురాలి బంధువులు శోకసంద్రంలో మునిగి పోయారు.

# జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధం



**మొదటి పేజీ తరువాయి** దోపిడీ చేసి అవస్థలకు గురిచేసిన జగన్ ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనతో పరిశ్రమలన్నీ పరారయ్యాయన్నారు. యువత ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వమే పరిశ్రమలను తరిమేసిందన్నారు. అనేక ఆశలు ఆకాంక్షలతో పట్టుదలతో చదివిన యువత ఉద్యోగ ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్దిష్టమైన ప్రణాళిక ముందు చూపుతో పాలన సాగించాల్సిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి యువత ఆశలను చిదిమేసిందన్నారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సహజ వనరులను కొల్లగొట్టారన్నారు. రైతన్నలను ఆదుకోవలసిన ప్రభుత్వం సబ్సిడీ పథకాలను ఎత్తివేసి తీవ్రంగా నష్టపరిచిందని ఆరోపించారు. నీటి వనరులను సరైన ప్రణాళిక పద్ధతి ప్రకారం పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం వాటర్ మేనేజ్మెంట్ నోటిఫికేషన్ ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. మొద్దు నిద్రపోతున్న వైసిపి ప్రభుత్వం జవాబుదారీతనం లేని పరిపాలన చేసిందన్నారు. వ్యవస్థల్ని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలు పరిపాలన చేశారని ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుతిన్నాడని ఎద్దేవా చేశారు. ఇసుక పాలసీ తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారని, మద్యనిషేధం అని చెప్పి సొంత మద్యం బ్రాండ్లతో వ్యాపారం చేసి ఎందరో మహిళలు కన్నీటికి కారణం అయ్యాడని ధ్వజమెత్తారు. తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి తనను పార్లమెంట్ లోక్సభ సభ్యుడైన కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఏలూరికి పార్టీలకతీతంగా ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ మద్దతు తెలుపుతున్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరికి ఆయా గ్రామాల ప్రజలు హారతులతో దిష్టి తీస్తూ పూల వర్షంతో స్వాగతం పలికారు. సాంబనన్ను గెలిపించుకుంటామంటూ... ప్రజలు సాంబన్న వెంట కదిలివస్తున్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



**మొదటి పేజీ తరువాయి** ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య నాయకులు దామచర్ల, మాగుంటలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు నిఖిల్ రెడ్డి, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీను, దుండి రాజేష్, మిరియాల కృష్ణ, పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, నల్లమల్లి బాలు ఆళ్ల శ్రీనివాస రెడ్డి, పలువురు ఆర్యవైశ్య నాయకులు, తదితర నాయకులు టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలినేనిని గెలిపించాలి

### హౌసింగ్ బోర్డులో వైసిపి బృందం ఎన్నికల ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఆదివారం 19వ డివిజన్‌లో వైసిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు (చిన్నారి), డివిజన్ అధ్యక్షులు ఆర్ రాజేష్, పార్టీ నాయకులు కరుణాకర్, శ్రీకాంత్, సాయి, కోటి ,బాబు నాయక్, సారి, హరిబాబు, రామాంజనే యులు, అశోక్, గొల్లపూడి కోటి, వెలుగోటి రవిచంద్ర, సురేష్, జిలాని భాయ్, చెన్నకేశవ, భాషా భాయ్, బూర్ల వెంకటేశ్వర్లులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బాలినేనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

# ఒక్కసారి గెలిపించండి-అభివృద్ధి చేసి చూపిస్తా: దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన హనుమంతునిపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి, పెద్ద గొల్లపల్లి, హనుమంతాపురం, ఉమ్మనపల్లి, నందనవనం, పంచాయతీలలో ఆదివారం వైసీపీ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అనే నాకు, ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు సహకరించి మా విజయానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరికి వేడుకుంటున్నానని దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. అలానే జగనన్న నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి, ఆస్ట్రేలియా పార్టీ విభాగం కన్వీనర్ చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి, మండల ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, కనిగిరి ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్,వాణిజ్య జనరల్ సెక్రటరీ కస్తాల బాలాజీ, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, వైస్ ఎంపీపీ శోభ, బెంజిమెన్, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, వైస్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మద్ది తిరుపతయ్య, సర్పంచ్ కత్తి రాజారావు, గురు ప్రసాదు, ఆదినారాయణరెడ్డి, వెంకీ, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

**- ఉగ్రను గెలిపించండి**



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో డమ్మీ ఈవీఎం పాడ్‌తో ఓటర్లకు సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని గ్రామ పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన ఉగ్ర మన ఓటు సైకిల్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరోసారి కనిగిరిని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తారని అన్నారు. ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు చేయాలని తెలియజేయడం జరిగింది.

## 29వ బ్లాక్ ఎన్నికల ప్రచారంలో అన్నా అనూష, వైకాపా శ్రేణులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో అన్నా రాంబాబు విజయ సంకల్ప ఎన్నికల ప్రచారంలో మన అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష ఆధ్వర్యంలో 29వ బ్లాక్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వార్డులలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మన మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి అన్నా రాంబాబుని, ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించమని వార్డులోని ప్రజలందరికీ కోరడం జరిగినది. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి కుల మతాలకతీతంగా అందాలంటే మరల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఓటేసి గెలిపించండి

**- వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్**



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసీపీ తరఫున ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న అన్నా రాంబాబుకు కుల, మతాలకు అతీతంగా ఓటేసి గెలిపించాలని వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహీయిద్దీన్ కోరారు. మార్కాపురం పట్టణంలో ఆయన వైసీపీ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే కార్యక్రమం చేపట్టి లోక్ సభ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకు ఓటేసి గెటలిపించాలని ఇంటింటికి తిరిగి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి ఓటేయాలని కోరితే ప్రజల నుంచి పెద్ద ఎత్తున అనుకూలంగా స్పందన వచ్చిందన్నారు. తమ నాయకుడు సీఎం వై.ఎస్.జగన్ చెప్పినట్లుగా వై నాట్ 175, వై నాట్ 25 లోక్ సభ అన్నది స్వాకారం కాబోటతోందని ఆయన వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని ఢంకా మోగించి చెబుతున్నామన్నారు. ప్రజలకు చేసిన హామీ ప్రకారం మరింత జనరంజక పాలన సాగడం ఖాయమన్నారు. రాష్ట్రంలోని ఎన్డీయే కూటమికి ఘోర పరాజయం తప్పదని వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జోస్యం చెప్పారు.

## అనగానిని ఆశీర్వదించండి మనందరికీ అండగా ఉంటాడు:ఉప్పల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: సైకిల్ గుర్తుకు ఓటేసి అనగానిని గెలిపించుకుంటే మనందరికీ అండగా ఉంటాడు అని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు అన్నారు. మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఆదివారం గుడ్ మార్నింగ్ అనగానికి ఓటేద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం, బాబు లు ముఖ్యమంత్రి చేసుకుంటే అన్నీ వర్గాల వారు అభివృద్ధి చెందుతారు.మే 13న జరిగే ఎన్నికలలో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉప్పాల రామారావు, కోట భార్గవ్, వంగర చక్రవర్తి, మొన్న, షేక్ బాజీ, సుభాని, కాటూరి తిరుపతి రావు, తాతా సీతయ్య, మొర్ల సీతారామయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సైకో జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అధోపాతాళానికి వెళ్ళింది



నగరం, మేజర్‌న్యూస్: సైకో జగన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అధోపాతాళానికి వెళ్ళిందని, ఏ సామాజిక వర్గం ఆయన పాలనలో సంతోషంగా లేదని, అవినీతిపరుడైన జగన్‌రెడ్డికి తిరిగి అధికారం కట్టబెడితే రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తాడని రేపల్లె శాసన సభ్యుడు, తాజా రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పీటావారిపాలెం, కారంకివారిపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి అధికారం కట్టబెడితే అన్ని వర్గాలకు మేలు చేస్తాడని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా చినమట్లపూడి, పూడివాడ గ్రామ పంచాయితీల్లోనూ ఇంటింటికీ తిరిగి గత టీడీపీ పాలనలో చేసిన అభివృద్ధిని చూసి సైకిల్ గుర్తుకు ఓటువేసి తనను, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో అనగానికి మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు కుటుంబరావు, గుడారంకయ్య, శివరామకృష్ణ, ఎన్‌వికే ప్రసాద్, వైవీఎన్ ప్రసాద్, ఉదయ్‌కృష్ణ, ఆయా పార్టీల ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరికలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల పంచాయతీ చిన్నపట్టపుపాలెంలో జువ్విగుంట ఎలమందయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు నియోజవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో ఆదివారం పసుపు కండువాలు వేసుకున్నారు. గ్రామానికి చెందిన తోట రామూర్తి, కోడూరు శ్రీను తదితరులు నాగేశ్వర రావును కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసలు, ఎందేటి శ్రీనివాసులు, తాటితోటి రవి, సుదర్శి కళ్యాణ్, సన్నిబోయిన సుబ్బారావు, సాంబయ్య, కేశవరావు, మిరియం కృష్ణారావు, మొగిలి సుబ్బారావు, ఊటుకూరు చిరంజీవి, రఘు, కొప్పోలు రవి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి వలసలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రాళ్లపల్లి పంచాయతీ నుండి జిల్లా జడ్పిటిషన్ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పి టిసి గుంటక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ వీడి వైసీపీలో చేరారు. కండు వాలు కప్పి పార్టీలోకి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పి.రాళ్ళపల్లి మాజీ సర్పంచ్ కడెం శ్రీరా ములు, తగరం దేవసహాయం, తగరం డేవిడ్, సలికినిడి యాకోబు, మధు, సిద్దు ఆర్ యంపి, లింగం కాశిరెడ్డి, లక్ష్మ య్య, తదితరులు చేరారు. కార్యక్ర మంలో గుంటక తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## నేడు గొట్టిపాటి ఎన్నికల ప్రచారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డీ.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం దొనకొండ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. వడ్లపాడు, సంగాపురం, చిలకాపల్లి, అనంతవరం, కలివెల్లి పల్లి, వీరేపల్లి, నడిగడ్డ పాలెం, మంగిన పూడి గ్రామాలలో ఉదయం ప్రచారం నిర్వహిస్తారు. సాయంత్రం సిద్దయ్య పాలెం, నారప రెడ్డి పల్లి, బసిరెడ్డి పల్లి, కొచ్చెర్ల కోట, ఎస్.సి కాలనీ, కట్టకిందపల్లి, పుల్లయ్య పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు.

# ఆర్యవైశ్యుల సంపూర్ణ మద్దతు యడం బాలాజీకే: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలోనే ఆర్యవైశ్యుల సంపూర్ణ మద్దతు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎడం బాలాజీకే అని మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం శ్రీ విజయలక్ష్మి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన పర్చూరు నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ, చీరాల మాజీ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, తిరుమల తిరుపతి వాసవి సత్ర సముదాయ చైర్మన్ దేవకి వెంకటే శ్వర్లు, ఎమ్మెల్సీ మరియు పర్చూరు నియోజకవర్గ పరిశీ లకులు తుమాటి మాధవరావు, పర్చూరు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిద్దా రాఘవరావు, బలరామకృష్ణ మూర్తి, తుమాటి మాధవ రావు,దేవకి వెంకటేశ్వర్లు, రావి రామనాథం బాబు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్, పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీ పోటీ చేస్తున్నారు. మీ అమూల్యమైన 2 ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియ్జెజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు, ఇంకొల్లు మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ చిన్ని పూర్ణ రావు, యద్దనపూడి మండలం ఆర్యవైశ్య ప్రెసిడెంట్ మువ్వల రాంబాబు, కారంచేడు మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ కూనిశెట్టి శ్రీనివాసరావు, మార్టూరు మండల ఆర్యవైశ్య ప్రెసిడెం ట్, ఆత్మకూరి సీతారామంజనేయులు, నూనె వెం కటేశ్వర్లు, పొత్తూరి శివ, ఆర్యవైశ్య సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు హెూం ఓటింగ్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లను నియోజకవర్గం కేంద్రమైన ఎర్రగొండపాలెంలో రెండు రోజులుగా ఉద్యోగులచే హెూం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయమై త్రిపురాంతకం తహసిల్దార్ రామకృష్ణ వరప్రసాద్‌ను వివరణ కోరగా రెండు రోజులుగా జరిగిన హెూం ఓటింగ్ లో నాలుగో తేదీ శనివారం 13 మంది ఐదో తేదీ ఆదివారం 16 మంది ఓటింగ్‌లో పాల్గొన్నట్లు తాసిల్దార్ విలేకరులకు తెలిపారు. ఈ ఓటింగ్ కార్యక్రమంలో పి.ఓ.ఏ.పి.వో. మైక్రో అబ్జర్వర్, వీడియో గ్రాఫర్ ఒక సెక్యూరిటీ పోలీస్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులతో ఈ హెూమ్ ఓటింగ్ నిర్వహించినట్లు తాసిల్దార్ తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో కూనం రాఘవరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామంలో పారిశ్రామికవేత్త కూనం రాఘవరెడ్డి, సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అభివృద్ధి కావాలంటే కందుకూరు నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించాడు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలన అంతమొందించండి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: దేశంలోనూ రాష్ట్రంలోనూ జరుగుతున్న దుర్మార్గపు పాలన అంతమొందించాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బూరగ సుబ్బారావు పేర్కొన్నారు,ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేమూరు, భట్టిప్రోలు, మండలగ్రామాల్లో మరియు బలవరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి రాబోతుందన్నారు, మోడీ నియంతృత్వ పాలనలో ప్రజల హక్కులు భక్షించబడ్డాయని గుర్తు చేశారు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన పూర్తి అవినీతిమయమైందని ఇటువంటి పాలకులను గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందిఅన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో క్రియాశీలకంగా మారుతుంది అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు, వారితోపాటు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి, మండల పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు, నగేష్, కమ్యూనిస్టు పార్టీ నాయకులు బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, టీ కృష్ణ మోహన్ ఉన్నారు.

# పేదలకు అండగా జగనన్న సంక్షేమ ప్రభుత్వం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తూ పేదకుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసిపి సంక్షేమ పాలనకు ఫ్యానుగుర్తుపై ఓటువేసి వైసీపీ అభ్యర్థులు డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఆశీర్వదించి గెలిపించాలని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు అన్నారు. ఆదివారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ముస్లింకాలనీలో సర్పంచ్ షేక్ ఖాదరబీ బుజ్జి అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ ఎన్నికల ప్రచారంలో కదిరిబాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా కదిరి బాబురావు కదిరిపార్థసారథిలను బుజ్జిబ్రదర్స్ ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కదిరి బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమపథకాలను కులమతవర్గాలకు అతీతంగా అర్హతకలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమాన్ని అందించిన జగనన్నకు అండగా నిలబడి రానున్న ఎన్నికల్లో ఫ్యానుగుర్తుపై ఓటువేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అదేవిధంగా గతంలో నేను శాసనసభ్యునిగా నియోజకవర్గానికి అధికనిధులు మంజూరు చేయించి అభివృద్ధిచేశానని అందులో భాగంగా గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రహదారులు చెరువుకట్టల అభివృద్ధి జాతీయరహదారి మంజూరు డబుల్ రోడ్డు నిర్మాణం ట్రిపుల్ ఐటి మంజూరు డొక్కలవాగు బ్రిడ్జి నిర్మాణం జూనియర్ కళాశాల స్వంతంగా వ్యవసాయ ఉద్యానవన కళాశాల, అంతేకాకుండా ఇంటింటికి తాగునీరు పథకం మంజూరు ఆర్వోప్లాంట్ల నిర్మాణం తదితర అభివృద్ధిపనులు చేపట్టానని రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను భారీమెజార్టీతో గెలిపించాలని ప్రజాసమస్యల పరిష్కారం అదేవిధంగా గ్రామాలను మరింత అభివృద్ధిచేసే భాధ్యతనాది అని తెలిపి ప్రతిఒక్కరు జగనన్న సంక్షేమప్రభుత్వానికి ఓటువేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కదిరి బాబురావు, కె.పార్థసారథి, సర్పంచ్ షేక్ ఖాదరబీ బుజ్జి,మాజీఎంపిటిసిలు మూరం కాశిరెడ్డి, మునగల నారాయణరెడ్డి నాయకులు గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఇర్ల వీరాంజనేయులు, ఖాసిం పీరా, అంకయ్య, సున్నా నారాయణ, యం.గోపి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపికి నీరాజనాలు పలుకుతున్న అంబేద్కర్ కాలనీ ప్రజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో నాయకులంతా ఒక్కతాటిపై నడుస్తూ మాలలంతా వైఎస్ఆర్సిపికి ఓటు వేయాలని నా ఎస్సీ, నా బీసీ నా ఎస్టీ, నా మైనారిటీ నా ఈ బిసి నా ఓసీలు అని అందరి మద్దతు కూడా కడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కి నియోజకవర్గం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ ఓసీలు అండగా నిలవాలని ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి ఎర్రగొండపాలెం గడ్డ వైసిపి అడ్డా లాగా నిరూపించాలని రాష్ట్రంలో 175 అసెంబ్లీలో రెండవ పులివెందులగా చిన్న పులివెందులుగా పేరుగాంచిన ఎర్రగొండపాలెం గడ్డపై వైసీపీ జెండా అత్యధిక మెజారిటీతో రెపరెపలాడాలని మాజీ మండల కోఆప్షన్ సభ్యులు మాజీ మండల ఉపాధ్యక్షులు నీలం లాజరస్, మాలల శంఖారావం రాష్ట్ర అధ్యక్షుడు బొందలపాటి జాన్, త్రిపురాంతకం మండల ఉపాధ్యక్షురాలు గొట్టిముక్కల రెబ్కా ప్రసాద్, ఎంపీటీసీ మాలపాటి మోహన్ దాసు, వైసిపి నాయకులు కర్ణమాల కోటి అచ్యుతరావు, బొందలపాటి చిన్న, బొందలపాటి చిన్న వెంకట స్వామి తదితర నాయకులు పిలుపునిచ్చారు.



## జగన్ గెలుపు పేద వర్గాల గెలుపు: ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

మార్కాపురం, మేజర్‌న్యూస్: జగన్ గెలుపు పేద వర్గాల గెలుపు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. ఆదివారం మార్కాపురం వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీకి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని బ్రహ్మయ్య మాదిగ అన్నారు. మాటిస్తే నిలబడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, క్రైస్తవులు జగన్ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా మాట ఇచ్చి మాట తప్పారని, బిజెపి పదేళ్ల పాలనలో అర్ధ రూపాయి ఖర్చు కాని వర్గీకరణను చట్టం పార్లమెంటులో ప్రవేశ పెట్టకుండా సుప్రీంకోర్టుకు తోసివేశారన్నారు. ప్రధాని మోదీ మాదిగలతో కలిసి పని చేస్తామని చెప్పడం మాదిగలను నమ్మించి నిట్టనిలువునా గొంతు కోసినట్లేనని విమర్శించారు. చంద్రబాబు మాదిగలకు పెద్ద మాదిగ ఉంటానని చెప్పి దారుణంగా మోసం చేశారని విమర్శించారు. మందకృష్ణను, చంద్రబాబును, బిజెపి లను నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. జగన్ గెలిస్తే మాదిగలు అభివృద్ధి చెందుతారని ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు అన్నా రాంబాబు, కె.పి నాగార్జున రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్లు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ పానుగంటి షాలెం రాజ్ రాష్ట్ర నాయకులు మందాడి పీటర్ మాదిగ, మైనార్టీ నాయకులు ఉస్మాన్ భాష, మండల అధ్యక్షుడు దారి వేముల రమేష్, వైసిపి మహిళా నేత ఆదిమూలపు రోజ్ లీడియా, జయమ్మ, ప్రియాంక ఆనంద్, విజయ్, నాగరాజు, యేసు, రత్నం, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు విడుదల అశోక్, మోషే, త్రిపుర, చిన్న పాల్గొన్నారు.



## 15 కుటుంబాలు టీడీపీలో చేరిక

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బూరేపల్లి గ్రామానికిచెందిన 15 కుటుంబాలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి శాసనసభ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో ఆదివారం ఒంగోలులోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. తెలుగుదేశం పార్టీలో తన సమక్షంలో చేరిన సుంకర గురవయ్య, సిరిమల్ల వీరాంజనేయులు, కురిచేటి పోతురాజు, కేశవరపు గురుప్రసాద్, కావూరి నాగరాజు, మంద యేసయ్య, కావూరి దేవదాసు, పమిడి అవినాష్, పమిడి రామకృష్ణ, కేసవరపు గోవిందా రాజులు, దాసరి మరియదాసు, తెళ్ళ రామాంజనేయులు, కావూరి సుబ్బారావు, కురిచెటి చరణ్, బొమ్మనబోయేన ప్రసన్నఆంజనేయులు, కురిచటి పోతురాజు, కాకుమాను సుబ్బారావులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి వారి మెడలో పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కష్టపడి సైకిల్ గుర్తుపై ఓట్లు వేయించి తెలుగుదేశం పార్టీని సంత నూతలపాడు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బోడపాటి రామకృష్ణ, కొమ్మాలపాటి సుబ్బారావు, రావిపాటి శ్రీనివాసరావు (అన్నంగి), కొమ్మాలపాటి నవీన్, తాతపూడి నాగరాజు (ఐ టిడిపి), దాసరి నవీన్, బొమ్మనబోయిన శ్రీనివాసరావు, కోనికి వెంకయ్య, పాలడుగు నిఖిల్ పాల్గొనడం జరిగినది.



## వైయస్సార్ సి పి దూకుడు ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు సచివాలయ పరిధిలోని జిలుగు వారిపాలెం,గుప్తా వారి పాలెంల లో 190,194 పోలింగ్ బూత్ ల పరిధిలో జగన్ కోసం సిద్ధం పేరుతో బూత్ కన్వీనర్ దావూరి నాగ మల్లేశ్వరరావు,ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రచారంలో జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఓటర్లకు వివరంగా తెలియ పరుస్తూ జగనన్న ఇచ్చిన నవరత్నాలు పేరుతో ఎన్నో పథకాలు గురించి తెలియజేస్తూ ప్రభుత్వం వల్ల మంచి జరిగితే మీరు మీరు పార్టీకి సపోర్ట్ చేయాలని ఎంపీపీ లలిత కుమారి తెలియపరిచారు.మరియు వేమూరు వైఎస్ఆర్సిపి బలపర్చిన అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ను మీ పవిత్రమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

## వైసీపీ,టీడీపీ రెండు అవినీతి పార్టీలే: జై భారత్ పార్టీ అభ్యర్థి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్) అధికార వైసిపి పార్టీ, తెలుగుదేశం పార్టీ రెండు అవినీతి పార్టీ లేనని అవినీతికి వ్యతిరేకంగా పోరాడే పార్టీలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని జై భారత్ పార్టీ అభ్యర్థి దూరు భాగ్యరాజు పిలుపునిచ్చా రు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చుండూరు మండలంలోని చినపరిమి, చిన గాజులూరు,మూల్పూరు, కూచిపూడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అవినీతి రహిత పాలన, పేదల సంక్షేమం,జై భారత్ పార్టీ ముఖ్య ఉద్దేశాలని వివరించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.

## మన భవిష్యత్తు మన చేతుల్లోనే

### - సైకిల్ కు ఓటు వేయండి, వేయించండి
### - లింగసముద్రం మండలంలో
### హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం

లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలంలో ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం ప్రజాభిమానంలో హోరెత్తుతోంది. ఎక్కడికి వెళ్లినా, ఊరు వాడా ఏకమై ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. వలేటివారిపాలెం మండలం లోని బొంతవారిపాలెం, లింగసముద్రం మండలంలోని చినపవని, అన్నెబోయినపల్లి, పెదపవని గ్రామాల్లో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి చోటా ఆయన పూల వర్షంలో తడిసిపోతున్నారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, పార్టీ సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వాళ్లంతా ఈసారి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను పదిమందికి వివరిస్తూ, వారి చేత కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేయించాలన్నారు. స్థానికుడైన తాను ఎల్లప్పుడూ



నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**చినపవని గ్రామంలో.....**

గ్రామానికి చెందిన కొమ్మి లక్ష్మీనారాయణ, వెంకట ప్రసాద్, దామా చిన్నబ్రహ్మయ్య, పిడతల మాల్యాద్రి, కిషోర్ బాబు, శెట్టిపల్లి మాల్యాద్రి, మాలకొండయ్య, గుండెమడుగుల చిన్నబ్బాయి, దీవెనకుమార్, తొండల యేసురత్నం, ఒంగోలు మధు, గుడిమెట్ల నాగార్జున, పూరిమిట్ల దిబ్బయ్య, బండి పెద్దబ్రహ్మయ్య, గుండెమడుగుల చిన్నపోలయ్య, గుండెమడుగుల రోశయ్య, ఊరుపల్లి యాకోబు, సునీల్ తదితరులు పార్టీలో చేరారు

**ఆర్.ఆర్.పాలెం నుంచి....**

వైసిపి ముఖ్యనాయకుడు, ఆర్ఆర్ పాలెం సర్పంచ్ చింతగుంపల వీరభద్రయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు చొప్పర శ్రీను, రమణయ్య, వెంకటేశ్వర్లు, భార్గవ్, ఆనమసాని చెన్నుకృష్ణ, శ్రీహరి, యడవల్లి మోహన్ తదితర కుటుంబాలు పార్టీలో చేరాయి.

**అన్నెబోయినపల్లిలో....**

గ్రామానికి చెందిన బండ్లమూడి లక్ష్మీనరసింహం, వంకదారి రమణయ్య, కొనికే రామారావు, వంకదారి రాములు, యర్రజొన్న వీరయ్య తదితరులు పార్టీలో చేరారు.

**ఉలవపాడు మండలం కరేడు నుంచి...**

కరేడు పంచాయతీలోని ఓరుగంటిరెడ్డిపాలెం నుంచి మాజీ వైస్ సర్పంచ్ ఆసోది కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి , సాయిభానురెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, చిట్టా నాగేశ్వరరావు, అరవ సురేష్ రెడ్డి,తీగల రవికుమార్ రెడ్డి, చిట్టా శివాజీరెడ్డి, చిలకా మాధవరావు, పెళ్లేటి ప్రసాద్ రెడ్డి, చిట్టా బ్రహ్మయ్య, పాదాల శివకుమార్ రెడ్డి, రంగని రాములురెడ్డి, పల్లెబోయిన శ్రీనివాసులురెడ్డి, పిన్ని వెంకారెడ్డి, అఖిల మస్తాన్ రెడ్డి, కంసాని సుబ్బారెడ్డి తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమాల్లో లింగసముద్రం మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, చినపవని నాయకులు సొంపల్లి మనోహర్, ఉమ్మనేని నరసింహారావు, కేశినేని నాగేశ్వరరావు, ముళ్లపాటి చౌదరి, పారా బుచ్చయ్య, ముళ్లపాటి మహేష్, మాదవరపు బ్రహ్మయ్య, సుబ్బిశెట్టి మోహన్రావు, షేక్ బాబు, కొల్లూరు సుబ్బారావు, పిడతల నరసింహారావు, జనసేన నాయకులు ఇనకొల్లు శ్రీనివాసులు, అన్నెబోయినపల్లి నాయకులు బాసం ప్రసాదు, పాలంకి వెంకటేశ్వర్లు, బండ్లమూడి రామయ్య, శ్రీను, ఆంద్రా మాలకొండయ్య, సాదు ఫల్గుణ, బాసం హరిబాబు, తోట వేణు, కొనికి బాలకృష్ణ, నాగినేని రవి, బింగి వెంకటేశ్వర్లు, జడ బాబూరావు, తోకల కొండయ్య, జడ మోహన్ ,బండ్లమూడి మణి, బొంతవారిపాలెం నాయకులు సాదం సుబ్బారావు, గాయం సుబ్బారావు, గుమ్మా వెంకట్రావు, పెరుగు నాగరాజు, సంగా పాండురంగారావు, సాదం వెంకటరావు, పెరుగు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి

### - 8వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: ఓటు అనే ఆయుధంతో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 8వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు 5 సంవత్సరాలు జగన్ రెడ్డికి ఏ నమ్మకంతో అయితే అధికారం ఇచ్చారో ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ధ్వజమెత్తారు.నాడు పాదయాత్రలో అధికారమే లక్ష్యంగా వందలాది హామీలను ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేశాడని అన్నారు.99 శాతం హామీలు నెరవేర్చానని అబద్ధాలు చెబుతూ ప్రజలను మరో మారు మోసం చేయడానికి జగన్ రెడ్డి సిద్ధంగా ఉన్నాడని, ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో కొత్త కుట్రలకు తెరలేపారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆడ బిడ్డ నిధి కింద ప్రతి మహిళకు రూ.1500 చొప్పున అందిస్తామన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తామని తెలిపారు. ప్రతి యువకునికి ఉద్యో గం కల్పించే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తామని ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పంచడమే కూటమి లక్ష్యమన్నారు. నిరుద్యోగులకు ప్రతినెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. తొలుత పేద వృద్ధుల కోసం ఎన్టీఆర్ పెన్షన్ అమలుచేస్తే చంద్రబాబు రూ.2వేలకు పెంచా రన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.4వేల పింఛన్ అందిస్తామన్నారు. ప్రమాదం లో చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షల బీమా, బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీపై రుణాలు టీడీపీ ఘనత అన్నారు. వేలాది మందికి విదేశీ విద్య అవకాశం కల్పించింది చంద్రబాబు అన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి వైసీపీకి జగన్ రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### -ఇంటూరి, వేమిరెడ్డిని గెలిపించండి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్యకందుకూరు మండలంలోని కొండి కందుకూరు పంచాయతీలోని కొండి కందుకూరు, బొడపాటివారి కొష్టాలు ప్రాంతాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోదండరామ స్వామి ఆలయం, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, పార్లమెంటు అభ్యర్థి వేమూరి ప్రభాకర్ రెడ్డి ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను సౌజన్య అభ్యర్థించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలను ఆదుకుంటుందని కాలనీవాసులకు ఆమె భరోసా ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు కరపత్రాలు పంచారు. గ్రామ పార్టీఅధ్యక్షుడు ఈదర నరసయ్య, చెంచు రామయ్య, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, మెండా గోవిందు, మెండా ప్రసాద్, బి.అనిల్, నిమ్మకాయల రామకృష్ణ, దివి సురేష్, మాలకొండయ్య, మాధవరావు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని భారీమెజారిటీతో గెలిపించాలని టిడిపి జనసేన నాయకులు పలువురు ఓటర్లను కోరారు. ఆదివారం పూణేనగరంలో కనిగిరి ప్రాంతానికి చెందిన పలువురిని కలిసి రాష్ట్రాభివృద్ధికి ప్రజాసంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టీడీపీ



ఉమ్మడి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు అందుకు టీడీపీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్ కాపాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టిబోయిన వెంకటేశ్వర్లు, ఆర్.కె.వలి, గూడంశెట్టి రవికుమార్, కామనబోయిన చెంచయ్య, శ్రీనివాస్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమాల్లో బుర్రా మధుసూదన్ టాప్

### - కందుకూరులోనూ బుర్రాకు పరాభవం తప్పదు : ఇంటూరి
### - విఆర్ కోటలో పెద్దఎత్తున టిడిపిలోకి వలసలు



లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలం విఆర్‌కోట, విశ్వనాథపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాల్ రావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివచ్చి తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. గడిచిన ఐదేళ్లలో కనిగిరిలో బుర్రా మధుసూదన్ చేసిన అవినీతి అక్రమాలపై ఆ పార్టీ నేతలే పోరాటం చేశారు. ప్రతి పనికీ కమిషన్లు దండుకున్నారు. గెలిచాక అందుబాటులో ఉండటం లేదని ప్రజలే చాలాసార్లు



నిలదీశారు అని నాగేశ్వరరావు అన్నారు. మరోసారి పోటీ చేస్తే ప్రజలు చిత్తుగా ఓడిస్తారని బుర్రాకు అర్థమైంది. కాబట్టే కందుకూరుకు వలస వచ్చారు. కానీ ఇక్కడ ప్రజలు చాలా తెలివైన వాళ్ళు. నాన్ లోకల్ అభ్యర్థికి ఓటు వేయడం కంటే స్థానికుడిని ఆదరించడం మేలన్న నిర్ణయానికి వచ్చారు అన్నారు. ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు.

**విఆర్ కోటలో భారీగా చేరికలు.....**

మన్నం శ్రీనివాసరావు, శివరామయ్య, ముప్పరాజు అంజయ్య, మల్లికార్జున, పూరిమిట్ల యలమంద, కిన్నెర దత్తాత్రేయ, చెరుకూరి వీరరాఘవులు, కామినేని శివయ్య, నూతలపాటి మాల్యాద్రి, జడ ప్రభుదాసు సహా 60 కుటుంబాలు నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ప్రచారంలో బొల్లినేని నాగేశ్వరరావు, వంకాయలపాటి మాల్యాద్రి, ముప్పరాజు లక్ష్మీనరసింహం, ఉన్నం రమేష్, ఉన్నం వీరాస్వామి, బోయిళ్ళ కొండపనాయుడు, తాటికొండ మాలకొండయ్య, బత్తిన లక్ష్మయ్య, వడ్లమూడి పెద్ద చెంచయ్య, కొమరగిరి అంకయ్య, దార్ల వెంకటయ్య, ఇంకా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే టిడ్కో గృహాలు అందిస్తాం: ఎమ్మెల్యే గొట్టిపాటి




## 18వ వార్డులో ఎమ్మెల్యే గొట్టిపాటి ఎన్నికల ప్రచారం

అద్దంకి మేజర్‌న్యూస్:ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు టిట్కో గృహాలను అందిస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 18 వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఇంటిం టికి వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టో లోని హామీలతో కూడిన కరపత్రాన్ని అందజేశారు, ఈ నెల 13న జరుగు ఎన్నికల్లో సైకిల్ గుర్తు మీద ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల్ని మహాశక్తి గా రూపొందించేందుకు మహాశక్తి పథకం,ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,18-నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1500, ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద ఏడాదికి రూ. 15 వేలు, యువతకు రూ.3 వేల నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాల భర్తీ,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం,కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు,పూర్ టు రిచ్ తో పేదల్ని ధనికులుగా చేసేందుకే మేనిఫెస్టో రూపొందించి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. అలాగే వార్డులోని మౌలిక వసతులు కల్పన, నూతన గృహాలు,డ్రైనేజీ కాలువల నిర్మాణం, దృష్టికి వచ్చిన పలు సమస్యలను మొదటి ప్రాధాన్యత గా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.వైసీపీ పాలనతో ప్రజలంతా నష్టపోతున్నారని రాష్ట్రంలో జరగ బోయే నష్టాన్ని ప్రజలంతా గమనించాల న్నారు. వైకాపా అధికారంలోకి రాగానే ప్రజల కోసం కట్టిన ప్రజావేదికను కూల్చారని, రాజధాని కోసం 50 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారని, రాజధానిలో రూ.10 వేల కోట్లు ఖర్చు పెడితే నాశనం చేశారని విమర్శించారు.చెత్తమీద కూడా పన్ను వేసిన ఏకైక ప్రభుత్వం జగన్‌రెడ్డిదేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు సమిధలుగా పేదవాడి టిడ్కో గృహాలు మారాయన్నారు. గృహాలు ఇవ్వడం చేతకాని ముఖ్యమంత్రి చెత్త పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు.జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక పేదల సొంతింటి కల పెనుభారంగా తయారైందని, అధికారంలోకి రావడం కోసం నోటికొచ్చిన అబద్దాలు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇళ్ళు కట్టి ఇవ్వడానికి నానా తంటాలు పడుతున్నారన్నారు.పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 3,13,832లక్షల గృహ సముదాయాల 90శాతం నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అద్దంకి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన శాశ్వత మంచినీటి పథకానికి తెలుగుదేశంపార్టీ హయాంలో తాను రూ.84కోట్లు మంజూరు చేయించానని, కానీ నేటికీ పనులు పూర్తి చేయక పోవడం ప్రజలపట్ల బాధ్యత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చని చెప్పారు.ఐదేళ్ళ కాలంలో జగన్ రెడ్డి చేసింది ఏమిటి అంటే, మా ప్రభుత్వంలో నిర్మితమైన గృహాలకు రంగులు వేసుకోవడం, శిలాఫలకాలు పెట్టుకోవడం మినహా చేసింది శూన్యమని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహాలను పేదలకు ఉచి తంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపి, జనసేన, బిజెపి, నేతలు, కార్య కర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.




## రెండో విడత ఈవిఎంలకు ర్యాండమైజేషన్

– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోక్‌సభ ఎన్ని కలలో వినియోగించే ఈ.వి. ఎంలకు ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదివారం నిర్వహించారు. జిల్లాకు వచ్చిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతాలతో కలిసి ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రకాశం భవనంలో ర్యాండమైజేషన్ చేశారు. ఒంగోలు లోక్ సభకి 15 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున రెండో బ్యాలెట్ యూనిట్ కూడా వినియోగించవలసి ఉన్నది. ఈ నేపథ్యంలో బెంగుళూరు నుంచి వచ్చిన అదనపు బ్యాలెట్ యూనిట్లకు శుక్ర, శని వారాలలో మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోడౌన్లలో అధికారులు ఎఫ్.ఎల్.సి. నిర్వహించారు. అనంతరం శనివారం రాత్రి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీటికి మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహిం చారు. ఆ మేరకు ఆదివారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీటిని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. తదుపరి చర్యలలో భాగంగా నియోజకవర్గ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈ.వి.ఎంలను తరలించేందుకు రెండో విడత ర్యాండమైజేషన్ ను ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో నిర్వహించారు.

ఈ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు డి.క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ), బి.రాజశేఖర్ (బి.జే.పీ) అభ్యర్థులు కోటా సూర్యతేజ, సింగమనేని శ్రీకాంత్, దేవిరెడ్డి బాలాంజనేయులు, ఇతర అభ్యర్థుల తరపున ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఇంటింటా పెద్దిశెట్టి వరలక్ష్మీ ప్రచారం

దామచర్ల, మాగుంటను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపే లక్ష్యంగా 19వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటా కరపత్రాలు అందజేస్తూ సైకిల్ గుర్తుకు ఓటేసి దామచర్ల, మాగుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముత్యాల నాగేశ్వరరావు, పోతంశెట్టి దుర్గాప్రసాద్ కందుల పద్మ, 29వ డివిజన్ భూత్ ఇన్చార్జిలు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, సయ్యద్ రబ్బాని,షేక్ సుభాని, షేక్ అష్రఫ్ వలీ, షేక్ రసూల్ బాషా, షేక్ కాలేషా, షేక్ అబ్దుల్ రెహమాన్, అయినాబత్తిన వెంకటేష్, చెన్ను శివ, దేవరకొండ నవీన్ బాబు, మేకల నారాయణ, పసుపులేటి ప్రభు, కండ్లగుంట మస్తాన్ బాబు, మునగాల రామాంజనేయులు, మన్నేపల్లి శ్రీను, తోట నారాయణ, సోమా నాయక్, గుర్రం ఆకాష్, పల్లపు సుమంత్, కూటాకొల్ల శ్రీనివాసరావు, 29వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు దాలా మహేష్, జనసేన పార్టి నాయకులు పోతంశెట్టి శ్రీ పాద సాయి, ఏలూరి వెంకటేష్, జల్లిపల్లి వసంత రాయుడు, సింగరాజు తేజ, తదితర కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



# రైతులపై ప్రభుత్వానికి కనికరం లేదు:గొట్టిపాటి లక్ష్మి




దర్శి, మేజర్‌న్యూస్: పంటకు పెట్టుబడి పెరిగింది ధరలు లేవు రైతుల వేదనను తెలుసుకున్న తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మిర్చి కల్లాల వద్దకు వెళ్లి ఆదివారం సాయంత్రం రైతుల సాధక బాధకాదలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది క్వింటా ధర 20వేలకు పైగా ఉండడంతో రైతాంగం మిర్చి పంట వైపు మొగ్గు చూపారు అంతేగాక గత రెండేళ్లుగా నల్లి తెగులుతో రైతాంగం నష్ట పోయింది అయితే రాష్ట్ర ప్రభుత్వం వారి నాదుకోవడంలో విఫలమ య్యారని అన్నారు. కనీసం సబ్సిడీ కూడా ఇవ్వకుండా రైతాంగాన్ని ఇబ్బందులు గురి చేశారు. అనేకమంది రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి పంట దిగుబడి రాక లక్షల రూపాయల నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అయినా ఈ ప్రభుత్వానికి కనికరం లేదు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై పంటలకు బీమా విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయకపోవడంతో రైతులు ఎంతో నష్టపోయారు ఏడాది కూడా రైతులు మిర్చి వేసి నష్టాలు చవిచూడాల్సి వస్తుందని గొట్టిపాటి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దర్శి ప్రాంతం రావడంతో దొనకొండ కురిచేడు దరిసీ ముండ్లమూరు తాళ్లూరు మండలాలలో వేలాది ఎకరాలు మిర్చి పంట వేశారు అయితే మిర్చిని నిలవ చేయడానికి కూడా కోల్డ్ స్టోరేజీలు లేక రైతులు పంటలు కల్లాలపై మంచుకు ఎండకు పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే దర్శి ప్రాంతంలో వ్యవసాయ మార్కెట్ల ద్వారా కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసేందుకు నిన్న చంద్రబాబు నాయుడు గారిని కూడా నేను కోరడం జరిగింది అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు . రానున్నది రైతు పక్షపాతి ఓటమి ప్రభుత్వం నేను మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ చెల్లిగా మీ కూతురుగా వచ్చాను రైతులను ఆదుకుంటాం రైతులు కోసం పనిచేస్తాం దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తాం నన్ను నమ్మండి ఆదరించండి అభిమానించండి ఆశీర్వదించండి... సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా పెద్దలు గౌరవనీయులు మా గుంట శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విన్నవిం చు కుంటున్నాను. ఈ కార్యక్రమంలో కురిచేడు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వారికి ఇంకో అవకాశం కల్పించారు జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల విధులలో ఉన్న ఏ ఒక్క ఉద్యోగి ఓటు హక్కు కోల్పోకూడదు అనే ఉద్దేశం తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మరొక అవకాశం కలిపిస్తూ, ఉత్త ర్వులు జారీ చేసి ఉన్నారని తదను గుణంగా బాపట్ల ఇతర జిల్లాల యందు ఎన్నికలు విధులకు నియమింపబడి వివిధ కారణాల రీత్యా ఓటు హక్కును ఫారం-12( పోస్టల్ బ్యాలెట్) దరఖాస్తు చేయకుండా ఉన్న వారు వినియోగించుకొనుటకు, మే 7 మరియు 8 వ తేదిలో ఓటు హక్కు కలిగిన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫారం-12 మరియు సంబందిత ఎన్నికల విధి నిర్వహణ ఉత్తర్వు లు సమర్పించి ఓటు హక్కును వినియోగించుకో వాలని జిల్లా ఎన్నికల అధికారి పి. రంజిత్ భాషా ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొనే ఉద్యోగులకు ఆ రోజు ప్రత్యేక సాధారణ సెలవును ఉపయోగించుకొను అవకాశం కల్పించారు.

## వెబ్ కాస్టింగ్ అసెంబ్లీ నియోజకవర్గాలుగా పులివెందుల,కుప్పం, పిఠాపురం లను ఎంపిక చెయ్యాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే 14 అసెంబ్లీ నియోజకవర్గాలును అత్యంత సమస్యాత్మక నియోజక వర్గాలు గా ప్రకటించారు.అదే విధముగా పులివెందులలో గత 40 సంవత్సరాలు గా వైఎస్ఆర్ కుటుంబం 100 పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్, దాడులు, ఎన్నికల సిబ్బందిని బెదిరించి చేసిగెలవడం అందరికీ తెలిసిందే.కుప్పం లో జగన్ డైరెక్షన్ లో ప్రతిపక్ష నేతల మీద దాడులు చేసారు.అదే విధంగా పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం లో అనేక మంది ఎంఎల్ఏ ఎంపి మంత్రులను నియమించి,వందల కోట్ల రూపాయలు ఓటరు కు ఇవ్వడం , బెదిరించడం అధికార పార్టీ నేతలు చేస్తున్నారని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస్ రావు కేంద్ర ఎన్నికల సంఘం కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆదివారం మాట్లాడుతూ అందువల్ల పులివెందులలో, కుప్పం,పిఠాపురం లో కేంద్ర బలగాల మోహరింపు చేసి, శాంతి భద్రతలు కాపాడాలి అని,అన్ని పోలింగ్ కేంద్రాలు వద్ద వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని శ్రీనివాస్ రావు కోరారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధనకార్యదర్శి జవహర్ రెడ్డి లు ఇద్దరూ కూడా జగన్ కు తొత్తుగా ఉన్నారు అని,వెంటనే సస్పెండ్ చేసి,సమర్ధ వంతంగా ఎన్నికలు నిర్వహించే అధికారు లను నియమించాలి అని విజ్ఞప్తి చేశారు.

## యస్.ఎమ్.యెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలం లోని కొమ్మినేని వారి పాలెం గ్రామంలో శనివారం యస్.ఎమ్.యెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలకు,మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం ఫౌండేషన్ వారు మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు.టీం సభ్యులు %నా%. సూరిబాబు,కె. సురేష్,సూర్యం,వెంకటేష్,బాషా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనిగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపిస్తే రాష్ట్రంలో కనిగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండులో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి దేవినేని ఉమా మహేశ్వరావు విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ 160 స్థానాల్లో విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కనిగిరి నియోజ కవర్గంను అభివృద్ధి చేసేందుకు ఉగ్రనరసింహారెడ్డి పక్కా ప్రణాళికతో సొంత మేనిఫెస్టో రూపొందించడం ఆయన దార్శనికతకు నిదర్శనం అన్నారు. 60 వేల మంది ఉపాధి కోసం వలస వెళ్లి ఉన్నారంటే కనిగిరి ప్రాంతం ఎంత వెనుకబడి ఉందొ అర్థం చేసుకోవచ్చు నని చెప్పారు. ఈ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం వెలిగొండ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసి త్రాగు, సాగు నీటికి ఇక్కట్లు లేకుండా చేస్తాం అని పేర్కొన్నారు. ఉగ్ర నరసింహారెడ్డి అధికారం ఉన్నా లేకపోయినా కనిగిరి ప్రాంత అభివృద్ధి గురుంచి చంద్రబాబుతో కలిసినప్పుడ ల్లా చర్చిస్తారని తెలిపారు. ఉగ్రనరసింహారెడ్డి నాయక త్వంలో 70 శాతం ఇళ్లకు తిరిగి బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారంటీ కార్యక్రమం చేసిన నాయకులు, కార్యక ర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండుటెండలో 45వేల మంది వచ్చి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొ న్నారంటే ఆరోజే ఉగ్రనరసింహారెడ్డి విజయం ఖరారు అయిందని అన్నారు. ఎన్డీఏ కూటమిలో పెద్ద మనసు తో పవన్ కళ్యాణ్ చేరడం శుభపరిణామమని అన్నారు. 500 రోజులుగా కనిగిరిలో అన్న కాంటీన్ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. వైసీపీ అవినీతి పాలనను ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే ఉగ్రనరసింహారెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఉగ్రనరసింహారెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొశిరెడ్డి కాలనీకి చెందిన 22 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరగా ఉగ్రనరసింహారెడ్డితో కలసి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసు లు రెడ్డి, షేక్ ఫిరోజ్, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, గుడి పాటి ఖాదర్, ఐవి నారాయణ, చింతలపూడి తిరుపాలు, అచ్చాల రవి, చిన రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పుట్టలమ్మ తిరునాళ్ళ మహోత్సవం





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని గ్రామ దేవత పుట్టలమ్మ అమ్మ వారి తిరునాళ్ళ మహోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి రథానికి శిడిమాను ఏర్పాటు చేశారు. గ్రామంలోని రైతులు తాము పండించిన పంటలు వరి ,వేరుశనగ, మొక్కజొన్న పంటలు తెచ్చి శిడిమానుకు కట్టారు.శిడిమాను అగ్ర భాగాన ఉన్న బోనులో అమ్మవారి మొక్కుబడి మేక పిల్లను ఉంచి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు చేయించారు. తిరునాళ్ళకు వచ్చిన భక్తులు పుట్టలమ్మ అమ్మవారికి జేజేలు పలుకుతూ కొబ్బరి చిప్పలు ,నిమ్మపండ్లు ,జీడీ పండ్లు శిడిమాను కు వేశారు.అనంతరం శిడిమానుకు మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు.టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన రెడ్డి సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు గుండ్రెడ్డి శివ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గుడి వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ లో చిన్నారులు, మహిళలు ఆటబొమ్మలు ,అమ్మవారి చిత్రపటాలు ,తినుబొండారాలు కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ ఎం.రవికృష్ణ ,కమిటీ సభ్యులు కంకణం బాలాజీ ,పుప్పాల శ్రీను ,దామర్ల రాజు ,దామర్ల పూర్ణం ,సురా హనుమంతరావు, గుండ్రెడ్డి వెంకటనరసయ్య ,బొమ్మిశెట్టి అమ్మయ్య ,పుప్పాల వెంకటేశ్వరరావు,యంపరాల శ్రీను ,వెంకట్రావు ,ముప్పా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పౌర సమాఖ్య ఆధ్వర్యంలో అసెంబ్లీ అభ్యర్థుల ముఖాముఖి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పౌర సమాఖ్య ఆధ్వర్యంలో 5-5-2024 సాయంత్రం బాపట్లలోని ఎకో హౌస్ లో బాపట్ల అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన టి.డి.పి. అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, వై. ఎస్సార్ సి.పి. అభ్యర్థి కోన రఘుపతి, సమాజ్వాది పార్టీ అభ్యర్థి గొర్ల శ్రీనివాసరావు, బి. ఎస్. పి. పార్టీ అభ్యర్థి గూడె రాజారావు లను పౌర సమాఖ్య అధ్యక్షులు బి. శరత్ బోస్ వేదిక మీదకు ఆహ్వానించి ముఖాముఖి కార్యక్రమ నిర్వహణ ఉద్దేశ్యాన్ని తెలిపారు. బాపట్ల అభివృద్ధికి సంబంధించి పౌర సమాఖ్య సభ్యులు డా. పి. విజయ్ కుమార్, డా. పి.సి. సాయిబాబు, డా. పి. ఆశా మాధవి, జి. రమాదేవి, జీవి అడిగిన ప్రశ్నలకు అభ్యర్థు లు తమ సమాధానాలు వినిపించారు. బాపట్లలో పెరగ నున్న జనాభాకి తగ్గట్టుగా పరిశ్రమలు, ఉపాధి అవకా శాలు పెంచటానికి, విద్యారంగంలో నైపుణ్యాభివృద్ధికి, నల్లమడవాగు అభివృద్ధికి, బాపట్లను సాంస్కృతిక, క్రీడా రంగాలలో అభివృద్ధి చేయడానికి, వ్యవసాయ రంగంల్లో రసాయనిక ఎరువులు, పురుగుమందుల విచక్షణారహిత వాడకాన్ని అరికట్టడానికి, బాపట్లను పర్యావరణహితంగా అభివృద్ధి చేయటానికి, ప్రభుత్వ ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంచటానికి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉండటానికి, శబ్దకాలుష్య నివారణకు, ట్రాఫిక్ నియంత్రణకు తదితర అంశాలకు సంబంధించి పౌర సమాఖ్య సభ్యులు అడిగిన వివిధ ప్రశ్నలకు అభ్యర్థులు తమ తమ సమాధానాలు వినిపించారు. రెండు గంటలు సాగిన ఈ కార్యక్రమం జీవి వందన సమర్పణతో ముగిసింది.

## మొదటి రోజు ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఒకటవ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్యోగులు బారులు తీరారు. బాపట్ల మున్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు ఉద్యోగులు క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు రావడంతో పోలింగ్ స్టేషన్ లోపల కూడా వేచి ఉండి ఓటు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చామకూరి శ్రీధర్ ఎన్నికల సరళని పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఉప్పు శ్రీనివాసులు ఉదయం నుండి సాయంత్రం ఐదు వరకు దగ్గరుండి అన్ని పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు శాతం 91.63% నమోదయాయని 837 ఓట్లు గాను 767 ఓట్లు పోల్ చేశారని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. ఉదయం 11 గంటల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద రాజకీయ నాయకులు అధికంగా ఉండకూడదని త్వరగా వెళ్ళిపోవాలని పట్టణ సీఐ ఆదేశాలు జారీ చేయగా ఎన్నికల నియమాలు మాకే వర్తిస్తాయా ప్రత్యర్థి పార్టీ వారికి వర్తించవా అంటూ సీఐపై వైయస్సార్సీపి ఎమ్మెల్యే కోన రఘుపతి పిఏ కర్లపాలెం కిషోర్ వాగ్వాదానికి దిగిన సంఘటన స్థానిక వాట్సాప్ గ్రూపులో హాట్ టాపిక్ గా మారింది. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవడంతో ఓటర్లు ఎండ తీవ్రతకు అనారోగ్యానికి గురి అయిన వారికి పోలింగ్ స్టేషన్ వద్ద వైద్య సదుపాయం అందుబాటులో ఉంచారు రిటర్నింగ్ అధికారి.

# టిడిపి క్యాడర్‌లో రోజుకు రోజు పెరుగుతున్న జోష్

## - వైకాపాను వీడి టిడిపిలో చేరికలు




దర్శి, మేజర్‌న్యూస్: టిడిపిలోకి చేరికలు రోజుకు రోజు భారీగా పెరుగుతున్నాయి. దీనితో టిడిపి క్యాడర్ లో జోష్ పెరిగి రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు పనిచేస్తున్నారు. దర్శిలోని డాక్టర్ లలిత్ సాగర్ నివాసం వద్ద ముండ్లమూరు మండలం, చింతలపూడి గ్రామానికి చెందిన వైసిపిని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆగ్రామానికి చెందిన దాసరి దయానంద్, ముట్లూరి కోటేశ్వరరావు, దాసరి తేజ, దాసరి జోసఫ్, దాసరి రమేష్, దాసరి కుమార్, దాసరి దేవా, వైసీపీని వీడి టిడిపిలో చేరారు. నవ్వులూరి పెద్ద అంజయ్య, కాటూరి ఏడుకొండలు, గుర్రం వెంకటనారాయణ, దామ కిట్టయ్య, గుర్రం బంగారయ్య ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.

# పేదల జీవితాలతో జగన్ చలగాటం

## - పూతలపట్టు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో కోటపాటి జనార్ధన్ రావు




పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నకిలీ మధ్యాన్ని ఏరులై పారించి పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పూతలపట్టు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోటపాటి జనార్ధన రావు అన్నారు. పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కలికిరి మురళీమోహన్, ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం పూతలపట్టు నియోజకవర్గం ఐరాస మండలంలోని వేదగిరి వారి పల్లి, కొత్తపల్లిలో స్థానిక టిడిపి నేతలతో కలిసి ఎన్నికల శంఖారావం నిర్వహించారు. పేదలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన్ రావు మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో పేదలకు సంక్షేమం లేదని ప్రాంతాల వారి అభివృద్ధి చేయలేదన్నారు. ఓటు అనే ఆయుధంతో రాష్ట్ర భవిష్యత్తు మీ బిడ్డల భవిష్యత్తును మీరే మార్చుకోవాలని ఓటర్లకు సూచించారు. సంపద సృష్టించి ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రజల జీవితాలను బాగు చేసే కూటమిని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13న జరుగు ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల సందీప్ నాయుడు, సోమశేఖర్ నాయుడు, పురుషోత్తం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కూటమిని గెలిపించుకుందాం



చీరాల, మేజర్ న్యూస్: రాష్ట్రానికి సీఎంతో పాటు అన్ని నియోజకవర్గాలలో ఉమ్మడి కూటమి అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా గెలిపించుకుందామని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలం లోని దేవాంగపురిలోని 12వ వార్డులో ఆదివారం ఉమ్మడి కూటమి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మద్దులూరి మాలకొండయ్యను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్ర ఆబునాయుడును మనమందరం గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిద్ది బుచ్చేశ్వరరావు, దండా రాజా, ఆర్ వెంకటరావు, దున్న చిన్నారావు, హేచ్చిన రమేష్, బస్వా ప్రకాష్, దున్న లక్ష్మి, భువనేశ్వరి, నాసిక శివాజి, సజ్జా అనిత, మేడికొండ భరణరావు తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బలపడుతున్న ఉమ్మడి కూటమి



చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో కూడా ఉమ్మడి కూటమికి జనాధరణ పెరుగుతూ బలపడుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య తనయులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న పార్టీ కార్యాలయంలో ఆదివారం 32వ వార్డు గ్రామస్థులు పలువురు యం గౌరీ అమర్నాథ్‌ను, మహేంద్ర నాథ్‌లను మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ఉమ్మడి కూటమికి విజయానికి మావంతు పూర్తి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రెలు కాపరికి ఆర్థిక సహాయం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు గ్రామంలోని ఎస్‌టి కాలనీకి చెందిన ఇండ్ల మల్లయ్య 33 గొర్రె పిల్లలను శనివారం కుక్కలు కొరికి చంపాయి. అతనికి రెండు లక్షలు రూపాయలు ఆస్థి నష్టం జరిగింది. టిడిపి నాయకులు ఆకుటుంబాన్ని పరామర్శించి మీకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మల్లయ్య కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయంను అందచేశారు. ఇచ్చిన మాట ప్రకారం తనకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న టిడిపి నాయకుల మేలును ఎన్నటికీ మరువలేనని మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బేతపూడి రామారావు, మాజీ సర్పంచ్ బ్రహ్మేశ్వరరావు, గుంటుపల్లి రంగనాయకులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో బిఎన్




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సంతనూతలపాడు మండలంలోని పి.గుడిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని, బాపట్ల పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ని ఆశీర్వాదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే యామిని బాల, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త కందుకూరి బాబు కోరారు. 20 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు. బోడపాలె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ టీడీపీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



దర్శి, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి టిడిపిలో చేరుతున్నట్లు తూర్పు విరాయ్య పాలెం ఎస్‌సి కాలనీ వాసులు తెలిపారు. దర్శిలోని తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం ఎస్సి కాలనీ వాసులు వైసిపిని వీడి డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీరాయపాలెం టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పేద ప్రజలు అభ్యున్నతే టిడిపి ధ్యేయం

## - దర్శి అభివృద్ధి చంద్రబాబుతోనే

## - పోతవరంలో టిడిపి నాయకులు ప్రచారం



దర్శి, మేజర్‌న్యూస్: పేద ప్రజలు అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమని ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు ఎనలేని కృషి చేశారని డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. దర్శి మండలంలోని పోతవరం గ్రామంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయానికై ఎన్నికల ప్రచారంను కడియాల లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడుతూ గతంలో కూడా టిడిపి హయాంలోనే దర్శి అభివృద్ధి జరిగిందని, మరల చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం అని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు రావాలన్న చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. ఇంటింటికి డాక్టర్ లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తిరిగి సూపర్ సిక్స్ పథకాలు గురుంచి వివరిస్తూ ఎమెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో పోతవరం గ్రామ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మారం' ఇంటికి మంత్రి 'మేరుగ నాగార్జున'

## – మంత్రి గెలుపుకు మారం వర్గం సహకారం అందేనా..?

## – నాటి నుండి కలుపుకోని మేరుగ నేడు కలవ ంటపై రాజకీయవర్గాలల్లో చర్చ




చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు నియోజకవర్గంలోని చీమకుర్తి మండలంలో అధికార వైఎస్సార్ పార్టీ అభ్యర్థిగా ఉన్న రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున ఆదివారం వైసీపీ కీలకనేత మారం వెంకారెడ్డిని కలుసుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఆదివారం అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ పరిశీలకులు, మాజీ ఎయంసి చైర్మన్, పార్టీ కీలక నేతగా ఉన్న మారం వెంకారెడ్డి తల్లిగారైన వర్ధంతి కార్యక్రమానికి సంతనూతపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున హాజరైనారు. దీనిపై మండలంలోని అధికార ప్రతిపక్ష నేతలల్లో కీలక చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున సంతనూతలపాడు అసెంబ్లీ వైఎస్సార్ పార్టీ అభ్యర్థిగా తొలి జాబితాలోనే ప్రకటించబడి నాటి నుండి నేటి వరకు ఎన్నికల ప్రచారం చేస్తూ కూడా నేటి వరకు కూడా కీలకనేత అయిన మారం వెంకారెడ్డి కలవక పోవటం రాజకీయ వర్గాలల్లో చర్చనీయాంశంగా పార్టీకి లోపంగా భావించారు, కాని ఒక్క వారం రోజులుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మారం వెంకారెడ్డి తల్లి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని మారం వెంకారెడ్డితో సమావేశంలో ముఖ్యనేత ఒత్తిడి మేరకే అభ్యర్థి సమావేశం అయినట్లు వివిధ వర్గాల్లో చర్చజరుగుతుంది. గెలుపుకు పూర్తి సహకారం అందించాలని తన వర్గ నాయకులను, ప్రజలను కలుపుకొని పోయేలా పని చేస్తానని మారం వెంకారెడ్డికి హామినిచ్చినట్లు తెలుస్తుంది. వీరి కలయిక పార్టీకి ఎంత ఉపయోగపడుతుంది అనేది రాజకీయ వర్గాలల్లో చర్చజరుగుతుంది.

# ఆర్యవైశ్యుల ఆధరణ కూడా అవసరం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అన్ని సామాజిక వర్గాల ప్రజలతో పాటు ఆర్యవైశ్య సామాజిక వర్గ ప్రజలు ఆధరణ కూడా ఎంతో అవసరమని ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు మరియు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు. స్థానిక ముంతావారిసెంటర్ సమీపంలోని ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య సామాజిక వర్గ ప్రజలు ఆత్మీయ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు, నందిగం సురేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సామాజిక వర్గ ప్రముఖులు మాట్లాడుతూ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థింగా నందిగం సురేష్‌ను, ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌బాబును అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిమటా సాంబు, బీరక సురేంద్ర, డాక్టర్ హైమా సుబ్బారావు, జంజనం శ్రీనివాసరావు, గుంటూరు ప్రభాకర్‌రావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, ప్రత్తి వెంకట సుబ్బారావు, తిరువీధుల రవి, చేబ్రోలు బాలాజి, కొత్తమాసు పూర్ణచంద్ర రావు, బాంబే సురేష్, అక్షింతల శ్రీనివాసరావు, ఆర్‌వి స్వామి, వలివేటి మురళీకృష్ణ, కెవి సుబ్బారావు, వేముల నాగేశ్వరరావు, వేముల చంద్రశేఖర్, జివిఎల్ నారాయణ, వి రాజా, జి విశ్వం తదితరులు ఆర్యవైశ్య సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఒక్క అవకాశం ఇవ్వండి

పొదిలి, మేజర్‌న్యూస్ : అభివృద్ధి చేసే నాయకులకు ఒక అవకాశం ఇవ్వాలని కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మీ, కోరారు. 8 వార్డులో వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు



ఆదివారం. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సైకిల్ గుర్తు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఇమామ్ సాహెబ్ , మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, , మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహర్ ఉన్నిసా బేగం, ఎస్సీ సెల్ నాయకులు ముక్కర కిరణ్, మైనార్టీ నాయకులు ఖ లనాయక్, తెలుగు యువత నాయకులు బాదం రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బాపట్ల జిల్లా ఆర్టిసి నోడల్ అధికారి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కుందుర్తి గ్రామానికి చెందిన వల్లెపు పూర్ణచంద్రరావు బాపట్ల జిల్లా ఆర్టీసీ స్పెషల్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు ఇటీవల ఆయనను బాపట్ల జిల్లా ఆర్టీసీ నోడల్ అధికారిగా నియమితులయ్యారు ఆదివారం అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు ఆర్టీసీ ఉద్యోగులందరూ ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు



## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలన

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు మరియు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌లు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక ఉమెన్స్ కళాశాలలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నందిగం సురేష్, కరణం వెంకటేష్‌బాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరణం వెంకటేష్‌బాబు, నందిగం సురేష్‌లు అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి మన కందుల ప్రచారం విగ్నేష్ రెడ్డి

పొదిలి రూరల్ , మేజర్‌న్యూస్ : మండల కాటూరి వారి పాలెం గ్రామపంచాయతీలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి ఆదివారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా అభ్యర్థి అన్నాను ఆదరించండి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ :మార్కాపురం వైకాపా అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు ను ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ పొదిలి మండల వైకాపా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ కోరారు. ఆదివారం పుట్లువారి పల్లి, ఎర్రగడ్డ, కొనకనమిట్ల స్టేషన్ పల్లిలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నాయకుల పునుగోటి అంజిరెడ్డి, మెట్టు అల్లూరి రెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేఅభ్యర్థి అన్నా తోపాటు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరెడ్డి లను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరికూటి శిరీష, మోర అరుణ, గుంటూరు అనురాధ మొర సుబ్బమ్మ దోర్నాల మౌనిక సానికొమ్ము బాజీలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఉడుముల రవణమ్మ, కట్ల లక్ష్మి, పోతిరెడ్డి లక్ష్మి, నాయకులు పి.తిరుపతిరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసీపీని గెలిపించాలని నాయకుల విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ఫ్యాన్ గుర్తుమీద ఓటువేసి గెలిపిం చాలని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయ కులు అన్నారు. ఆదివారం మండలంలోని కొండబోయినపల్లె, బొమ్మినేనిపల్లె, పెదగోగు లపల్లి గ్రామాల్లో మండల వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో అర్హతకలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అవినీతి రహిత సంక్షేమపాలన అందించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా అందుబాటులో సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకు అందించడానికి వాలంటీర్లను నియమించి అర్హతకలిగిన ఒరతికుటుంబానికి అందించినట్లు రానున్న ఎన్నికల్లో సామాన్య కుటుంబం నుండి వచ్చిన మంచివ్యక్తి విద్యావంతుడు సౌమ్యుడు బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన దద్దాల నారాయణను కనిగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా అదేవిధంగా నమ్మకానికి మారు పేరు సహృదయుడు అయిన చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల వైసిపి అధిస్థానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి సంక్షేమపాలన కొనసాగింపుకు వైసిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నేడు మండలంలో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని వద్దిపాడు సంగాపురం వీరేపల్లి కలివేలపల్లి మంగినపూడి గ్రామాల్లో ఉదయం 8 గంటలకు సిద్దాయిపాలెం నారుపరెడ్డిపల్లి బసిరెడ్డిపల్లి కొచ్చర్లకోట కట్టకిందపల్లి పుల్లాయపల్లి గ్రామాల్లో సాయంత్రం నాలుగు గంటలకు దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని దొనకొండ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

## ట్రక్కు అదుపు తప్పి పల్టీ

### - నలుగురుకి గాయలు, ఒకరి పరిస్థితి విషమం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాయ పాలెం శంకరాపురం మధ్యలో 407 ట్రక్కు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయగా అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో నలుగురు గాయలు అయ్యాయి. మండలంలోని సింగన్న పాలెం కు చెందిన కొందరు సింగారకొండ దర్శనానికి వెళ్లి వస్తు శంకరాపురం సమీపంలోకి రాగానే ఎదురు వస్తున్న వాహనం తప్పించేందుకు ట్రక్ డ్రైవర్ సడన్ బ్రేక్ వేసాడు. దింతో ట్రక్కు పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో నలుగురికి తీవ్ర గాయలు అయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. 108 సిబ్బంది హరిబాబు ప్రధమ చికిత్స చేసి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.



## వగ్గంపల్లిలో ఇంటింటా టిడిపి ప్రచారం

### - ఉగ్రను గెలిపించాలని సూపర్ సిక్స్ పథకాలను పంపిణీ చేసిన బైరెడ్డి నాగార్జున రెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా



ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశ పెట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బైరెడ్డి నాగార్జున రెడ్డి, దేవనబోయిన సుబ్బయ్య, ఉప్పుగండ్ల రమేష్, రావి నాగార్జున చౌదరి, రెక్కల రమణారెడ్డి, చావా సుబ్బారావు, ఎలికా నాగశేషులు, ఉప్పుగండ్ల సురేష్, బైరెడ్డి రమణారెడ్డి, బైరెడ్డి సుధాకర్ రెడ్డి, బైరెడ్డి నాగిరెడ్డి, గుమ్మలంపాటి ప్రసాద్, బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి (తుఫాన్ రెడ్డి,చల్లా కిశోర్, మల్లెల రాజారావు, పారా వెంకటేశ్వర్లు, దారపనేని బాల చెన్నయ్య, మౌలాలి, నాయబా, దానమయ్య, ముక్కు తిరుపతయ్య, పూనూరి జాను, పూనూరి భాస్కర్, రాపూరి చంద్రమౌళి, ఇండ్లా మాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి ఓటు వేయండి

### - బుర్రా మధుసూదన్ యాదవ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఉలవపాడు గ్రామంలోని అంబేద్కర్ నగర్, వడ్డిపాలెం, వరిగచేను సంఘం ప్రాంతాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కందుకూరు నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తనను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిన 15 కుటుంబాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని భూమనపల్లి గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు మండల నాయకులు వీరపు నేని వెంకన్న చౌదరి విప్పర్ల శేషు అధ్యక్షతన దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల సాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి లలిత సాగర్ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



## తెలుగుదేశం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి

పంగులూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అని, మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావూరి రమేష్ అన్నారు.మండల కేంద్రమైన పంగులూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మద్దతుగా ప్రచారం నిర్వహించారు . రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని అత్యధిక సీట్లతో గెలిపించుకొని రాష్ట్ర భవిష్యత్తు మార్చుకునే సువర్ణ అవకాశం మన చేతుల్లోనే ఉందని ప్రజలం దరూ ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ అధికారంలోకి ఎన్డీఏ కోటమ్మ వస్తే ప్రజలకు జరిగే మంచిని వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లుగా తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రం అంధకారంలోగా మారిందని యువతకి ఉపాధి లేక పోరుగు రాష్ట్రాలకి తరలి వెళుతున్నారని రాష్ట్రంలో సామాన్య కుటుంబం బతికే పరిస్థితి లేదని అన్నారు. సామాన్యుడు బతకాలన్న యువతకు ఉపాధి కల్పించాలన్న బాబు అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావూరి రమేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బాచిన త్రివేణి బాబు, బాచిన చౌదరి బాబు, కుర్ర వెంకట్రావు, తాళ్లూరి రామాంజనేయులు, మండల తెదేపా నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సైకిల్‌ను మరువకండి

**- సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉగ్ర, మాగుంటలను గెలిపించుకుందాం**

**- ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో టిడిపి మహిళలు**

పొమూరు, మేజర్‌న్యూస్: ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి నారా చంద్రబాబు నాయుడును ఆశీర్వదించి సైకిల్ గుర్తును మరవకుండా ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీ జడ్పీటిసి బొల్లా మహాలక్ష్మి ఓటర్లను కోరారు. కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలలో కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), పువ్వాడి నాగమణి, గుంటుపల్లి సుజాత, దేవరపు నందిని, ఓరుగంటి సుబ్బమ్మ, షేక్ రహీమున్ని తదితరులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో విజేత బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మద్యం విక్రయాలు సమయపాలన పాటిచంకుండా విక్రయస్తుండటంతో జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలక్రిష్ణ ఆదేశాల మేరకు విజేత బార్ అండ్ రెస్టారెంట్‌ను సీజ్ చేయటం జరిగిందని సెబ్ అధికారులు తెలియజేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నదని, ఎన్నికల నియమావళిని పాటించకుంటే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. విజేత బార్‌లో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మద్యం విక్రయాలు చేయాల్సి ఉండగా, బార్ యజమానులు మాత్రం ఉదయం 6 గంటల నుంచి రాత్రి ఏ టైమ్‌లో నైనా మద్యం విక్రయాలు జరుపుతుండటంతో విజేత బార్ అండ్ రెస్టారెంట్‌ను సీజ్ చేయటం జరిగిందన్నారు. అధిక రేట్లకు మద్యం విక్రయిస్తున్నారనే విషయాన్ని సెబ్ అధికారులకు దృష్టికి విలేకర్లు తెలియజేయగా, అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరిపితే సమాచారాన్ని తెలియజేసినట్లయితే, ఆ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సెబ్ అధికారులు తెలిపారు.




# తెలుగుదేశం పార్టీలోకి ప్రతిరోజూ వలసలే

**- కందుకూరు వైసీపీలో ఓటమి భయం**

**- ఇంటూరికి భారీవిజయం ఖాయమంటున్న విశ్లేషకులు**

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో చేరికల పరంపర నిరంతరం కొనసాగుతుంది. ఎప్పటిలాగే ఆదివారం తెలుగుదేశం పార్టీలోకి అధికార వైసీపీ నుంచి చేరికలు భారీగా కొనసాగాయి. టిడిపి, జనసేన,బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సమక్షంలో పలు గ్రామాల వారు టిడిపిలో చేరారు.

**మహాదేవపురం నుంచి....**

గ్రామంలోజరిగినకార్యక్రమంలో గుళ్ళా మాలకొండయ్య, వైస్ సర్పంచ్ నర్రా వెంకటేశ్వర్లు, చింతా కోదండం, బెజవాడ పిచ్చయ్య, చిట్టా వెంకట్రావు, దామా శ్రీను, దామా సురేష్, కట్టా ప్రసాద్, కందుకూరు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఫణిదపు రోశయ్య, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ గుళ్ళా కృష్ణయ్య, దామా కృష్ణయ్య సహా భారీ సంఖ్యలో పసుపు కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికృష్ణ, ఉన్నం మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



**కందుకూరు పట్టణంలో.....**

పట్టణంలోని 18 వ వార్డు కు చెందిన సయ్యద్ ఫిరోజ్, ఆలీ, సాహుల్, రఫీ, మహబూబ్ బాషా, బబ్లు, నాయబ్, ఖాదర్, ఆసిఫ్, తన్నీరు నరసింహం తదితరులు చంటి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

మున్సిపాలిటీ పరిధిలోని శామీరపాలెం గ్రామం నుంచి బెజవాడ వెంకటేశ్వర్లు, పువ్వాడి కృష్ణ గూటూరి మాధవరావు, తదితరులు పార్టీలో చేరారు. స్థానిక నాయకులు తల్లపనేని రవీంద్ర, షరీఫ్, మునీర్, రసూల్ బాషా, సుభాని పాల్గొన్నారు. ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామం నుంచి నక్క కొండలరావు ఓగూరు శ్రీనివాసరావు తదితరులు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అమరనేని రాములు బెల్లం కృష్ణమోహన్ బండి వెంకటసుబ్బయ్య నాళం నారాయణరావు పాల్గొన్నారు.

# టిడిపి కూటమికి మద్దతివ్వండి

**- రిటైర్డ్ ఉద్యోగుల ప్రచారం**

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ, కందుకూరు తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ బంధువుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం చేశారు. పట్టణంలోని 30, 31 వార్డులు, పలు ప్రాంతాల్లో రిటైర్డ్ ఉద్యోగులను, బ్రాహ్మణ బంధువులను కలిసి మద్దతు కోరారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రిటైర్డ్ ఉద్యో గులకు, పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీసం దాచుకున్న సొమ్మును కూడా పొందలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి నెల కరెక్ట్ గా పెన్షన్ చేతికి వచ్చేదని, వైసీపీ ప్రభుత్వంలో రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు వాస్తవ పరిస్థితులపై ఆలోచించి, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును బలపరచాలన్నారు. కార్యక్రమంలో మంచిరాజు మురళీ మోహన్, నారాయణం రాధాకృష్ణ, గుంటూరు పద్మనాభశర్మ, శ్రీరామచంద్ర మూర్తి, రామచంద్రుని మోహన్ రావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

**- కరపత్రాలను ఆవిష్కరించిన సజ్జల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి బాధ్యత దళిత సమాజంపై ఉందని మాదిగ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దిపోగు కోటేశ్వరరావు అన్నారు. దళిత సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆదివారం



ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. సంఘ నేతలతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ నియోజకవర్గాలకు కరపత్రాలు పంపిస్తానని పెద్దిపోగు తెలిపారు. మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం బాగుటుందని, దళిత సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. వైసిపి అభ్యర్థుల గెలుపుకు దళితులంతా అండగా నిలవాలని కోరారు.

# 70 కుటుంబాలు టిడిపిలో చేరిక

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకు ప్రజా ఆదరణ పెరుగుతుంది. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. మండలంలోని మూలగుంటపాడు పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆటో వర్కర్స్ యూనియన్, ఊళ్ళపాలెం గ్రామానికి చెందిన 70 కుటుంబాల వారు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సత్యా కండవాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుందని, ప్రతి కార్యకర్త ఈ వారం రోజులు కష్టపడి సైకిల్ గుర్తుపై ఓటు వేసేలా ప్రజల్లో చైతన్యం తేవాలని, ప్రజలకు బాబు సూపర్ సిక్స్ పథకాలను, ఉమ్మడి మేనిఫెస్టోను వివరిస్తూ గడపగడపకు వెళ్లాలని సూచించారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని సత్య అన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటు



సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని., ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మించల బ్రహ్మయ్య, చీమకుర్తి కృష్ణ, కూనపురెడ్డి సుబ్బారావు, చంటితోపాటు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదలకుంటపల్లె ఇంటింటి ప్రచారంలో కల్పనా రెడ్డి, ఎంపీపీ కడప లక్ష్మి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదిలి కొండపల్లి గ్రామంలో, చిన్న పల్లెలో వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి భార్య అయిన కల్పనా రెడ్డి, గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలికొండ పల్లె గ్రామంలో కిష్టంరాజుపల్లె, గుర్రాల పేట, పొట్టి రెడ్డి పల్లె గ్రామాలలోని ప్రతి గడపకు వెళ్లి ప్రతి గడపకు వచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించవలసిందిగా పొదిలికొండ పల్లె గ్రామంలో కృష్ణంరాజు పల్లె, రాజుపాలెం పంచాయతీలోని గుర్రాలపేట, పొట్టిరెడ్డి పల్లె ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లెట్ ఇస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎంగా చేసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, రాజీనామా చేసిన వాలంటీర్లు, గృహ సారథులు, రాజుపాలెం సర్పంచ్ చేరెడ్డి రంగస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి 46 టిడిపి కుటుంబాలు చేరిక

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొబ్బూరు ఎస్సీ పాలెం 30 కుటుంబాలు, 16 బీసీ కుటుంబాలు గొబ్బూరు గ్రామానికి చెందిన 46 కుటుంబాలు వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల కాశయ్య, తాళ్ల బాలరాజు వీరి ఆధ్వర్యంలో టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలోకి 46 కుటుంబాలు యర్రగొండపాలెం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో వైసీపీలోకి ఆదివారం పార్టీలో చేరారు. వారికి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో తగిన గౌరవం కల్పిస్తామని తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.శ్యామ్, డి.ఇస్సాక్, ఎం.మరిబాబు, ఎం.చంద్రయ్య, జి.ఆవులయ్య, ఏసేబు, డి.దానమయ్య, జి.ఎస్.నాగరాజు, కె.పాపయ్య, డి.నాగయ్య, డి.డేవిడ్, జి.ఆమోస్, డి.వేదాంతం, ఎం.రాఘవ, డి.యోబు, డి.రాజేష్, డి.లూకయ్య, ఎం.నాగేష్, ఎం.దావీదు, ఎం.పిచ్చయ్య,



ఎం.జోసఫ్, బుడ్డి, డి.ఇజ్రాయిల్, సిహెచ్ చిన్ని, డి.యోహాన్, డి.ఇమ్మానియేల్, ఎం.శ్రీను, డి.పవన్ కుమార్, డి.రవి ప్రసాద్, కోనంగి శివరాజు, తాళ్ల శీను, తాళ్ల సాయి, నల్లపాటి ఆదినారాయణ, డి.ఇస్సాక్, డి.చిన్న ఇస్సాక్, జి.శ్రీను, డి.సిద్దు, బి.చిన్న ఎల్లయ్య, బి.ఎల్లయ్య, డి.హసన్ని, రాజా వలి, డి.రసూల్ కె.గురవయ్య, బి.గురవయ్య, వి.రామారావు, పి.రామయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను శాఖ అధికారుల అతిథి గృహం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఆదాయపు పన్ను శాఖ అధికారుల నూతన అతిథి గృహం ఆదివారం నాడు ఒంగోలులోని రామనగర్ 8వ లైన్‌లో ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆదాయపన్నుశాఖ చీఫ్ కమిషనర్ ఎస్ నరసమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం వాస్తవ్యురాలైన నరసమ్మ ఆదాయపన్ను శాఖలో అంచలంచెలుగా ఎదిగి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చీఫ్ కమిషనర్‌గా నియమితుల రావడం జిల్లాకి గర్వకారణం అని పలువురు అధికారులు ప్రశంసించారు. అలాగే ఆదాయ పన్ను శాఖ ఉన్నత ఉద్యోగుల కోసం నిర్మించిన ఈ నూతన అతిథి గృహం కోసం నిధులు సాంక్షన్ చేయించడంలో ఆమె కీలకపాత్ర వహించాలని ఉద్యోగులు చెప్పారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ నరసమ్మ మాట్లాడుతూ సొంత జిల్లాకు ముఖ్యఅతిథిగా వచ్చి నూతన అతిథి గృహాన్ని ప్రారంభోత్సవం చేయడానికి రావడం తనకు చాలా ఆనందంగా ఉన్నదని ఆమె చెప్పారు. అలాగే ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసుకోవడానికి ఏర్పాటు చేసిన నూతన సాఫ్ట్ వేరు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. రిటర్న్ దాఖలు చేసుకోవడానికి ఏఐఎస్‌లో పొందుపరిచిన సమాచారానికి అనుగుణంగా నమోదు చేసుకున్నట్లయితే సరిపోతుందని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చార్టెడ్ అకౌంటెంట్ల కు వివరించారు. ఈ సందర్భంగా ఆమెకు గురువులైన వెంకటేశ్వర్లు మాస్టారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ బి.సునీత, గుంటూరు జాయింట్ కమిషనర్ సంధ్యారాణి, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ సెల్వన్ రాజు, ఒంగోలు శాఖ అధికారి ఎం.దాసు, చీరాల, నరసరావుపేట ,తెనాలి ,బాపట్ల, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదాయ పన్ను శాఖ అధికారులు చీఫ్ కమిషనర్ నరసమ్మకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదాయపన్ను శాఖ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు అభివృద్ధిపై దామచర్ల మార్క్

### పుస్తకాన్ని ముద్రించిన మాజీ కౌన్సిలర్ అనంత మల్లిఖార్జున
### పుస్తకాన్ని ఆవిష్కరించిన దామచర్ల, రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: దామచర్ల జనార్ధన్ శాసన సభ్యులుగా ఉన్న హయాంలో ఒంగోలు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై మాజీ మాజీ కౌన్సిలర్ అనంత మల్లికార్జున పుస్తకాన్ని ముద్రించారు. నగరంలోని 13వ డివిజన్ బందర్ రోడ్డు లోపల ఆయన నివాసంలో అభివృద్ధి పుస్తకాన్ని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధణ్‌తో పాటు ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఆవిష్కరించారు. 2014 నుండి 19 వరకు ఒంగోలు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, ఆ అభివృద్ధి మళ్ళీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నందున పుస్తకం రూపంలో అందిస్తే ఒక అవగాహన ఉంటుందని భావనతో తన కుమారుడు అనంత రవితేజ ఈ పుస్తకాన్ని పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నేడు నెల్లూరు, రేపు బాపట్ల ఓటర్లకు అవకాశం

### ఉద్యోగ ఓటర్లకు నిర్దిష్ట తేదీలు ఖరారు
### కేంద్రీయ విద్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్







ఒంగోలు, మేజర్‌న్యూస్: పొరుగు జిల్లాలలో ఓటు కలిగి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటు సదుపాయాన్ని వినియోగించుకోవటానికి నిర్దిష్ట తేదీలను ఖరారు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. నెల్లూరు జిల్లాలో ఓటు కలిగిన ఉద్యోగులు ఈనెల ఆరో తేదీన ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బాపట్ల జిల్లాలో ఓటు కలిగిన ఉద్యోగులు ఈనెల ఏడో తేదీన ఓటు వేసేలా ఆకాశం కల్పిస్తున్నామన్నారు. వీరి కోసం ప్రత్యేకంగా ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాన్ని ఆదివారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టడంలో అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరు, బాపట్ల జిల్లాలు కాకుండా ఇతర జిల్లాలలో ఓటు కలిగి ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈనెల ఆరో తేదీ నుంచి 8వ తేదీ మధ్య ఎప్పుడైనా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డి.ఆర్. ఆర్.శ్రీలత, పోస్టల్ బ్యాలెట్‌ల జిల్లా మోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, డి.ఈ.ఓ డి. సుభద్ర, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# జోరుగా టిడిపిలోకి వలసలు

- వైసిపిని వీడుతున్న నాయకులు, కార్యకర్తలు
- 11, 9 డివిజన్ వైసిపి నేతలు, కార్యకర్తలు దామచర్ల సమక్షంలో టిడిపి తీర్థం







ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల దగ్గర పడుతున్న వేళ టిడిపిలోకి వలసలు ఊపందుకున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి నేతలు, కార్యకర్తలు వైసిపి వీడుతు న్నారు. ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

**11వ డివిజన్‌లో**....ఒంగోలు నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని క్లాపేటల కు వైసీపీ నాయకులు రాయపాటి వినోద్ కుమార్, సుందర్ సింగ్, తెళ్ళ సుజిత్, రాయపాటి అనిల్, తెలగల పూడి బెంజిమెన్‌లు పార్టీ వీడారు. దామచర్ల జనార్ధన్, మాగుంట శ్రీనివాసులరెడ్డిల సమక్షంలో టిడిపిలోకి చేరారు. వారితో పాటువారి అనుచరులు, కుటుంబ సభ్యులు 150మంది టిడిపిలోకి వచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**9వ డివిజన్‌లో**....నగరంలోని 9వ డివిజన్ నందు పులివెంకటరెడ్డి కాలనీ నందు వైసిపికి చెందిన జిలకర నవీన్, జిలకరమని, శిరి అశోక్, సాంబలు టిడిపిలోకి వచ్చారు. దామచర్లజనార్ధన్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు.వారితో 25 కుటుంబాలు వైసిపి వీడి టిడిపిలోకి వచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ అభివృద్ధి మా బాధ్యత

### కూటమి గెలుపుకు విశ్వబ్రాహ్మణలు అండగా నిలవాలి
### ఆత్మీయ సమావేశంలో దామచర్ల, మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి గెలుపుకు విశ్వబ్రాహ్మణులు అండగా నిలవాలని కూటమి నేతలు కోరారు. ఒంగోలు నగరంలోని గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్లో విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కూటమి ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా తాము పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజేపి నేతలు, విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.



## మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

**- దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని బాలాజీ నగర్, పోతురాజు కుంటలో వాసన్నను గెలిపించ మని ప్రచారం చేసి అనంతరం వెంగళరావు రూపొందించిన సామాజిక న్యాయం జగనన్నకే సాధ్యం కరపత్రంపోతు రాజు కుంట అంబేద్కర్ యవజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేసిన అనంతరం వెంగళరావు మాట్లాడుతూ దళితులు గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకోవాలని, ఇందుకు గడచిన ఐదేళ్ల పాలనే సాక్ష్యమని అన్నారు. రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు అమలుకాని మోసపూరిత వాగ్దానాలతో, మనముందుకు వస్తున్న వీరిని తరిమికొట్టాలని రాజ్యాంగాన్ని



మార్చాలని రిజర్వేషన్లు ఎత్తివేయాలని మోడీ ప్రయత్నిస్తుండగా మోడీతో చంద్రబాబు పవన్ కూటమి కట్టి, అడ్డగోలుగా ఆంధ్ర రాష్ట్రాన్ని విభజించి న కాంగ్రెస్ పార్టీ మోసపూరిత, అబద్దాలతో కూడిన గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న వీరిని తరిమికొట్టాలని, దళిత, గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకొవాలని, ఒంగోలు అసెంబ్లీ వైఎస్సార్ సిపి అభ్యర్థిగా జగనన్న బలపరచిన సుదీర్ఘ పరిపాలనా దక్షులు, విశాల హృదయులు పేదల పెన్నిధి ఐదుసార్లు శాసన సభ్యులుగా రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా జిల్లాకు యెనలేని సేవలు అందించి నేడు ఆరవ సారి ఒంగోలు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన ఆత్మ బంధువు బాలినేని శ్రీనివాసరెడ్డిని, పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుపై మన అమూల్య మైన ఓట్లు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకొని మన జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని, దళిత, గిరిజన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు లక్కేపోగు వెంకటరావు, సురేష్, బాబు, విద్యాసాగర్, కట్టా వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు





గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై చాణిక్య స్కూల్ సమీపములో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొలెరో వాహనంతో గిద్దలూరు నుంచి కంభంకు తరలిస్తున్న సిమెంట్ కంకర్ మిక్సర్ మిషన్ బొలెరో వాహనం నుంచి విడిపోవడం వల్ల రెండు ద్విచక్ర వాహనాలు సిమెంట్ కంకర్ మిక్సర్ మిషన్ ను ఢీకొట్టాయి. ఈ సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానిక గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. గాయపడ్డ క్షతగాత్రులలో ముగ్గురు కంభం మండలానికి చెందిన సర్వేయర్లు నాగార్జున రెడ్డి, కాశిరెడ్డి, వినయ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. వీరు ఎన్నికల విధులలో పాల్గొనేందుకు గిద్దలూరు కు వచ్చి తిరిగి కంభం వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## టిడిపి అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ

బల్లికురవ, మేజర్ న్యూస్: మండలంలోని కొత్త మల్లాయపాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం గొట్టిపాటి కమల కిషోర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నవరత్నాల పేరుతో జనాన్ని వంచించారని,ఇళ్ల పట్టాలు,మద్యపాన నిషేధం,పింఛన్ పెంపు,రైతు





రుణమాఫీ,డ్వాక్రా రుణమాఫీ అన్నింట్లో జగన్ ప్రజల్ని దారుణంగా వంచించాడని,అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ,ప్రతి ఏటా జనవరి 1 న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు.యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక,రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక,స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారింది అని ఆవేదన వ్యక్తంచేశారు.ఉపాధి,ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి వెల్లడించారని ఇది వైసీపీ చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు.

## ఆర్యవైశ్యులకు టిడిపి సముచిత స్థానం కల్పిస్తుంది

**- ఆశీర్వదిస్తే మార్కాపురంను మరింత అభివృద్ధి చేస్తాం**

**- ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల**

**- కందులకు ఘనస్వాగతం పలికిన గనుపూడి**



పొదిలి,మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులకు తెలుగుదేం పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని టిడిపి మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక వాసవీ కళ్యాణసదన్‌లో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ఆర్యవైశ్యులకు ఏ కష్ట మొచ్చినా ముందుండి పరిష్కరిస్తామని హామీనిచ్చారు.అధికారంలోకి వచ్చిన





వెంటనే మార్కాపురంను జిల్లాగా ప్రకటిస్తామన్నారు.వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి పొదిలి మండలాన్ని ఆయకట్టు పరిధిలో చేర్చి త్రాగు,సాగు నీరు అందిస్తామన్నారు.అలాగే బైపాస్‌ను ఏర్పాటు చేసి ట్రాపిక్ సమస్యకు విముక్తి కలిగిస్తామన్నారు.ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న డ్రైనేజ్ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు.ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశానికి వచ్చిన కందులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి బాస్కర్,మాజీ ఎంపిటిసి గునుపూడి మాధవీలు ఘన స్వాగతం పలికారు.పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఆరయవైశ్య సంఘం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున,తాల్లపల్లి సత్యన్నారాయణ,యక్కలి కాశీవిశ్వనాధం,అల్లంపల్లి శ్రీను,పబ్బిశెట్టి శ్రీనివాసులు,పెనుగొండ శ్రీను,పల్లబోయిన వెంకటేశ్వర్లు,దలదంకి వెంకట కృష్ణారావు,తాతా ప్రసాద్,సూరె సుబ్బారావు,గునుపూడి తిరుమలరావు,నూనె సుబ్రమన్యం,వివి మనోహర్‌రావు,ఐవి నారాయణ,సోమిశెట్టి చిరంజీవి,సోమిశెట్టి శ్రీదేవి,సామి రాజ,దివ్వెల మురళి,మేడా చిన్న సుబ్బ,సామి సూరి,పెరుమాళ్ళ చెంచు,గునుపూడి కృష్ణ,కొండవీటి వంశీ,చీతిరాల నాగేశ్వరరావు,అప్పల సత్యం,సింగంశెట్టి లక్ష్మినారాయణ,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీబాషా,పట్టణ,మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే అన్ని విధాల రాష్ట్ర అభివృద్ధి

కొనకనమిట్ల,మేజర్ న్యూస్: తెదేపా తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సీఎంగా చంద్రబాబు నాయుడును నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం నాగంపల్లి, సల నూతల ,గొట్లగట్టు గ్రామాలలో ఎన్నికల నిర్వహించారు. ప్రచార రథం పైనుంచి అభివాదం చేస్తూ ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కావాలంటే, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలంటే టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి అమలు చేసే ఆరు గ్యారెంటీ ల పథకాల గురించి వివరించారు. తొలుత పూల మాలలు వేసి, సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ మో రబోయిన బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామ సాని రామిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ మండల కన్వీనర్లు సప్పిడి రామలింగయ్య, తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వరికూటి వెంకటరామిరెడ్డి, కే నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, బిసి సెల్ నాయకులు ఎం కాటమరాజు, అంకాల రోశయ్య, పి సుబ్బయ్య,, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వి తిరుపతయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలు నాయకులు టిడిపి అభ్యర్థి కందులు నారాయణరెడ్డికి ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు.



## తెలుగుదేశం పార్టీ ద్వారానే మహిళాభివృద్ధి

**- గొట్టిపాటి ఝాన్సీ**

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగడం కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అద్దంకి ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. మండలంలోని రామకూరు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఇంటింటికి వెళ్లి ఓటర్లని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి ఝాన్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం మొదలు స్వయం సహాయక సంఘాల ఏర్పాటువరకు తెలుగుదేశంపార్టీ పాలనలో తీసుకున్న నిర్ణయాలేనని తెలిపారు.ఆడ పడుచులకు స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన సమజీవనం కల్పించాలన్నదే తెలుగుదేశంపార్టీ ఆశయమని అన్నారు.ప్రతిమహిళ ఆర్థికంగా ఎదగడం, మహిళలకు భద్రత, యువతకు బంగారు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని అని గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.



## శాంతినగర్ వద్ద రోడ్డు ప్రమాదం

**- ఐదుగురు పెద్దలకు తీవ్ర గాయాలు**

**- ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు**

**- స్పందించిన ఎమ్మెల్యే గొట్టిపాటి**

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నార్కెట్పల్లి హైవేపై శాంతినగర్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ప్రమాదం జరిగింది. సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు వెల్లలచెరువు విష్ణుప్రియ, గుదే పద్మావతి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం అద్దంకి వచ్చి పోస్టల్ ఓట్లు వినియోగించుకుని వెళ్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు శాంతినగర్ సమీపంలోకి వెళ్ళగా ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి డివైడర్ ఢీకొని రహదారికి రెండోవైపుకి దూసుకెళ్లింది. అదే సమయంలో అటుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అందులోని వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

**స్పందించిన గొట్టిపాటి...**

సమాచారం అందుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. క్షతగాత్రులను ఓదార్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన సేవలు నిమిత్తం ఒంగోలు ప్రైవేట్ వైద్యశాలకు తరలించేందుకు సన్నాహాలు చేశారు. మూడు ప్రైవేట్ అంబులెన్సను పిలిపించి గాయపడ్డ వారిని అందులో ఎక్కించి వాహనాల వెంట తన అనుచరులను ఇచ్చి



అందులో ఎక్కించి వాహనాల వెంట తన అనుచరులను పురమాయించారు. వెల్లల చెరువు తెదేపా నాయకులు చింతా రామారావు మరికొందరు గ్రామ నాయకులతో మాట్లాడారు. క్షతగాత్రులకు నిరంతరం అందుబాటులో ఉండవలసిందిగా సూచించారు. కిమ్స్ వైద్యశాల నిపుణులతో ఎమ్మెల్యే మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సేవలో ఎక్కడా రాజీ పడవద్దని వైద్యులకు సూచించారు.

## మా నాన్నను ఆశీర్వదించండి

**కందుల కుమార్తె కందుల నందిని**

కొనకనమిట్ల,మేజర్ న్యూస్ : మా నాన్న కందుల నారాయణరెడ్డిని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖండ మెజార్టీతో గెలిపించాలని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి కుమార్తె కందుల నందిని కోరారు. శనివారం మండలంలోని పాతపాడు గ్రామం లో ఆమె ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మారబోయిన బాబురావు యాదవ్, కామసాని వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.